18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 26 జనవరి 2025 | పేజీలు 16

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం..




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారుల చేత ప్రతిజ్ఞ గావించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజాస్వామ్య విలువలు కాపాడే విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకులను ఎన్నుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటుహక్కు నమోదు

మిగతా 3లో




## ప్రైవేటు ఆసుపత్రులను టార్గెట్ చేసిన దుండగుడు

**గత శనివారం అరెస్టు చేసిన మళ్లీ అదే తంతు**

**ఏకంగా 30 వేల వరకు వసూలు చేసిన వైనం**

**చోద్యం చూస్తున్న అధికారులు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వరుసగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న శివయ్య అనే వ్యక్తిని గత వారం రోజుల క్రితం నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలు ప్రచురించడంతో అతనిని అరెస్ట్ చేశారు. కానీ ఈసారి ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని వదిలి నగరంలోని వైయస్సార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను టార్గెట్ చేశాడు.

# మరోసారి సైబర్ నేరగాడి పంజా




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్** ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మీకు భారీ మొత్తంలో నగదు మీ అకౌంట్ లోకి జమ అవుతాయని చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడు. అయితే ఈ అంశంలో వారం రోజుల క్రితం అరెస్టు చేసిన వ్యక్తి మళ్లీ అదే తంతును ఎలా కొనసాగిస్తున్నాడు. అనే అనుమానం పెద్ద ఎత్తున వ్యక్తం అవుతోంది. అమాయకపు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఉన్నతాధికారుల నిర్లక్ష్యం నేపథ్యంలో అతని పంజాను మరోసారి విసిరాడని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

**20 వేలకు పైగా వసూలు**

నగరంలోని సాయి నగర్ లో ఉన్న వైయస్సార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దూదేకుల దస్తగిరి ఈనెల 10వ తేదీన ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతనిని వారి కుటుంబ సభ్యులు నగరంలోని వైయస్సార్ ఆసుపత్రికి తరలించారు. దీంతో ఈనెల 16వ తేదీన తొలిసారి 7799220080 నంబర్ నుంచి ఫోన్ చేసి మీకు ఆరోగ్యశ్రీ ద్వారా డబ్బులు పడతాయని తొలుత వెయ్యి రూపాయలు

03




నేటి యువత, ఓటు హక్కు లేనివారు

# ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించాలి :**

**15 జాతీయ ఓటర్ల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురము మేజర్ న్యూస్ :** నేటి యువత, ఓటు హక్కు లేనివారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించాలని

02







దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామికల్ ఫోరం సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రిని అభినందిస్తున్న జేసీ పవన్ రెడ్డి. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది.

అనంతపురం మేజర్ న్యూస్

పరిటాల కుటుంబంపై

# ప్రజలు చూపిన అభిమానం వెలకట్టలేనిది..

**పరిటాల రవి వర్ధంతి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు..**

**ఈ జన స్పందన మాపై మరింత బాధ్యత పెంచింది.... పరిటాల సునీత ,పరిటాల శ్రీరామ్**



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, టీడీపీ నాయకులు కీ శే పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు చూపిన అభిమానాన్ని గుండెల్లో పెట్టుకుంటామని పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కుమారుడు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. రవి 20వ వర్ధంతి నేపథ్యంలో వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పరిటాల రవి వర్ధంతి కోసం రామగిరి మండలం వెంకటాపురం గ్రామానికి వేలాదిగా జనం తరలివచ్చి ప్రజా నేతపై అభిమానం చాటుకున్నారన్నారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రముఖులు, అభిమానులు వచ్చి ఘన నివాళులర్పించారన్నారు. వర్ధంతి కార్యక్రమం కోసం వారం రోజుల పాటు శ్రమించిన పోలీసులు, ఆర్.డబ్ల్యూ.ఎస్, విద్యుత్ శాఖ, శానిటేషన్ సిబ్బంది, వాలంటీర్లు, కళాకారులు, భోజనశాల నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర టీడీపీ కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని టీడీపీ కార్యాలయాలు, ఇతర చోట్ల వర్ధంతి కార్యక్రమాలు, రక్తదాన శిభిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా

మిగతా 3లో



# మరోసారి సైబర్ నేరగాడి పంజా

మొదటి పేజీ తరువాయి

డిపాజిట్ చేయాలని తెలిపాడు. వారు డిపాజిట్ చేశారు. అనంతరం అదే రోజు 6900 ను జమా చేశారు. మీరు చెప్పిన విధంగా రిజిస్టర్ చేసామని ప్రస్తుతం ప్రాసెసింగ్‌లో ఉందని మరో 4500 చెల్లించాలని చెప్పాడు. దీంతో వారు మరోసారి అతను చెప్పిన విధంగా నగదును జమ చేశారు. శనివారం ఉద యం ఫోన్ చేసి వీటికి సంబంధించి రసీదులను నగరంలోని సూపర్ స్పెషాలి టీ ఆసుపత్రికి వస్తే అందిస్తానని తెలిపాడు. అక్కడికి చేరుకున్న వారికి కౌంటర్ లో అడిగితే ఈ వ్యవహారం మరోసారి బయటపడింది. వీరితో పాటుగా తాడిపత్రి మండలంలోని బురుజు పల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి కి ప్రమాదం జరగడంతో అతనిని కూడా వైయస్సార్ ఆసుపత్రిలో చేర్పి చికిత్సలు అందించారు. వారికి కూడా ఆరోగ్యశ్రీ ద్వారా డబ్బులు పడతాయని ఏకంగా తొలిసారి వెయ్యి రూపాయలు, మరోసారి ఐదువేల రూపాయలు, రిజిస్ట్రేషన్ కోసం 1800 రూపాయలను జమ చేయించుకున్నాడు. ఇలా అనేకమందితో అతను తన వ్యవహారాన్ని నడిపాడని విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఆగని వ్యవహారం.. చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

వారం రోజుల క్రితం శివయ్య అనే వ్యక్తిని గతంలో సైబర్ నేరాలకు పాల్పడుతుండగా అరెస్టు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ మరోసారి అతను ఇలాంటి వ్యవహారాన్ని ఎలా కొనసాగిస్తున్నాడు అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఏకంగా ప్రైవేటు ఆసుపత్రులను టార్గెట్ చేసి వేలకు వేలు డబ్బులను వసూలు చేస్తున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం రావడం లేదు. నిఘానేత్రం నిజంగానే నిద్రపోయిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమాయకపు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇలాంటి సైబర్ నేరాలకు వరుసగా పాల్పడుతున్న అధికార యంత్రాంగం చొరవ చూపకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యక్తిని అరెస్టు చేసిన తర్వాత మళ్లీ వదిలేసారా దీంతో అతను మరోసారి అదే పంథ ను కొనసాగిస్తుండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అమాయకపు ప్రజల దౌర్భాగ్యాన్ని ఆపే వారే లేరా అంటూ ప్రశ్నిస్తున్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి హత్యకేసును ఛేదించిన పోలీసులు

### ముద్దాయి అరెస్ట్ వివరాలను వెల్లడించిన డీఎస్పీ రవిబాబు



రాయదుర్గం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని డి.హీరేహాళ్ మండలం, ఓబుళాపురం గ్రామ శివారులో ఈనెల 20వ తేదీన జరిగిన గుర్తు తెలియని వ్యక్తి హత్యను డీఎస్పీ రవిబాబు, రూరల్ సీఐ వెంకటరమణ సూచనల మేరకు డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఐదు రోజుల్లోనే ఛేదించారు. ఆ వివరాలను స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ వెంక టరమణ, హీరేహాళ్ ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డితో కలిసి శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ రవిబాబు వెల్లడించారు. ఓబుళాపురం గ్రామ శివారులో కుంటవద్ద గుర్తు తెలియని వ్యక్తి శవం పడి ఉందని ఓబుళాపురం వీఆర్ ఓ బాలాజి నాయక్ 22వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం లను ఉపయోగించి, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి మరియు సిబ్బందితో కలిసి మృతుడు మహారాష్ట్రలోని సాంగ్లి జిల్లా, మీరజ్ టౌన్, తేరు ఏరియాకు చెందిన లేట్ శంకర్ చవాన్ కుమారుడు పాలి శంకర్ భోస్లే (40) గా గుర్తించినట్లు తెలిపారు. సంచార జీవనం చేస్తున్న మృతుడు తన భార్యా పిల్లలతో కలిసి సుమారు నెల కిందట ఓబుళాపురం గ్రామ శివారులో గుడారాలు వేసుకుని నివసిస్తున్నాడు. మృతుని మొదటి కూతురు భారతిని 8 సంవత్సరాల క్రితం కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా సంగనకల్ లో నివశించే శీను నాయక్ (31) ప్రేమ పెళ్లి చేసుకున్నాడు. వారి కుటుంబసాంప్రదాయాల ప్రకారం వరకట్నం ఇవ్వలేదు. అంతే కాకుండా పాలే శంకర్ భోస్లే అల్లుడు వద్దే రూ.80 వేలు అప్పు తీసుకున్నాడు. కట్నం ఇవ్వలేదు, ఇచ్చిన అప్పు అడిగితే తిరిగి ఇవ్వకపోగా తన కూతురుని వేరే వాళ్లకు ఇచ్చి పెళ్లి చేస్తానని బెదిరిస్తుండడంతో మనసులో పెట్టుకున్న శీను నాయక్ ( శ్రీ నాయక్) తన మామ అయిన శంకర్ భోస్లే ను 20వ తేదీ సాయంత్రం కత్తితో పొడిచి పరారయ్యాడు. ఈ కేసును 4 రోజుల్లోనే ఛేదించి, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకుని, ముద్దాయి శీను నాయక్ ను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. కేసును ఛేదించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు తాను కూడా అభినందిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిటాల కుటుంబంపై ప్రజలు చూపిన అభిమానం వెలకట్టలేనిది..

మొదటి పేజీ తరువాయి

జనం చూపిన ఈ అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. ముఖ్య ంగా పరిటాల రవి మరణించి 20ఏళ్లైనా ప్రజల గుండెల్లో ఆయనకున్న స్థానం చూసి చలించి పోయామన్నారు. వర్ధంతి రోజున వచ్చిన జన స్పందన మా పై మరింత బాధ్యత చూపిందన్నా రు. పరిటాల రవి చూపిన మార్గంలో రానున్న రోజుల్లో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపా రు. ఇక నుంచి రవి ఆశయ సాధనలో మరిన్ని అడుగులు పడుతాయని.. మీ ఆదారాభిమానాలు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం..

మొదటి పేజీ తరువాయి

చేసుకోనివారు ఎవరైనా ఉన్నట్లయితే వారికి అవగాహన కల్పించి, ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన యువత 60శాతం మాత్రమే ఓటుహక్కును వినియోగించుకుంటు న్నారని, నూరు శాతం వినియోగించుకునే విధంగా వారిలో చైతన్యం రావాల న్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక పోషిస్తా యని, ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కు అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటరు మాత్రమే అని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి వారిలో స్ఫూర్తిని నింపేం దుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. ఓటు హక్కు పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.

# ఏకగ్రీవంగా లత్తవరం ప్రాథమిక గొర్రెల సహకార సంఘం ఎన్నిక



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, ఉప సర్పంచ్ వంకలపాటి లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో లత్తవరం ప్రాథమిక గొర్రెల సహకార సంఘం ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి గుంతకల్ మండల వైద్యాధికారి డాక్టర్ పల్లా మహేష్ తెలిపారు. మండల పరిధిలోని లత్తవరం ప్రాథమిక గొర్రెల సహకార సంఘం ఎన్నిక నిర్వహించిన ఎన్నికల అధికారి పశువైద్యాధికారి డాక్టర్ పల్లా మల్లేష్ శనివారం సంబంధిత వివరాలు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లత్తవరం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణ చేపట్టినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. సంఘం అధ్యక్షులుగా బోయ ధనుంజయ, ఉపాధ్యక్షులుగా బట్టు నాయక్, డైరెక్టర్లుగా బన్నెల రాము, బన్నెల రమేష్, ఎం .మల్లేష్ నాయక్, ఎన్. భీమ్లా నాయక్, జే చిన్న ఎల్లప్ప ఏడుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు. మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులకు కూటమి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రాథమిక గొర్రెల సహకార సంఘం అభివృద్ధికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్ని విధాల తోడ్పాటు అందిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకురాలు లావణ్య, రెడ్డి మాసి అనిల్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

### రెవెన్యూ అధికారులు సిబ్బంది ఓటర్స్ డే ప్రతిజ్ఞ



గుత్తి, మేజర్ న్యూస్ : ప్రజాసామ్య ంలో ఓటు ఎంతో పవిత్రమైనదని తహసీల్దార్ డి ఓబులేసు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కారించుకొని ప్రత్యేక కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ తహశీల్దార్ డి.ఓబులేసు అద్వర్యంలో రెవిన్యూ సిబ్బంది విద్యార్థులు.ఓటరు దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ గా వచ్చి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ దేశంలో జనవరి 25వ తేదిన ఓ ప్రత్యేకత ఉందన్నారు..1950 జనవరి 25న ఎన్నికల కమిషన్ ఎర్పాటు చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆధికారికంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఓటరు దినోత్సవం ప్రధాన లక్ష్యం ఓటర్లకు సాధికారత జాగరూకత భద్రత కల్పిస్తూ సమాచారం అందించడం అన్నారు. 18 ఏళ్ళు నుండి ఓటువేసే యువత కులను నూతన ఓటరుగా నమోదు చేయడం వల్ల వారిని ప్రజాసామ్యంలో బాగసామ్యులుగా చేయడం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాసామ్య దేశమైనా ఓటు ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ సందీప్, వీఆర్వోలు, వీఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.



# రాప్తాడులో జాతీయ ఓటర్ల దినోత్సవం..

రాప్తాడు మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడులో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివ సీనియర్ ఉపాధ్యాయులు సాయి ప్రసాద్, రోజా రమణి, రాజేశ్వరి,విజయ లక్ష్మి,కళావతి సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు ఓటర్ల దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది పిల్లల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

# లింగమనల్లి కన్నడ ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడి టీవీ బహుమానం అందించిన కర్ణాటక ప్రభుత్వం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని లింగమనల్లి కన్నడ ప్రాథమిక పాఠశాలకు కర్ణాటక ప్రభు త్వం స్మార్ట్ ఎల్ఈడి టీవీ ఉచితంగా ప్రధానం చేసింది. ఈ సందర్భంగా కర్ణాటక సరిహద్దు ప్రాంతంకు గడి నాడ అనే కర్ణాటక ప్రభుత్వం నుంచి అందించినట్లు కన్నడ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపాధ్యాయుడు కూనే బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంఈఓ 2 నన్వర్ భాష, ఉపాధ్యాయులు తొండ హనుమంతప్ప, కన్నడ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దొడగట్టలో పశు ఆరోగ్య శిబిరం

### పాల్గొన్న మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షులు రామాంజనేయులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట గ్రామంలో శనివారం మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షుడు బోయ రామాంజ నేయులు ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఉండే రైతులకు సంబంధించిన మేకలు, గొర్రెలు, గేదెలు తదితర పశువులకు చికిత్సను అందించారు. కార్యక్రమంలో సోమలాపురం వెటర్నరీ అసిస్టెంట్ వసంత కుమారి, వినోద్ కుమార్, వెటర్నరీ సిబ్బంది వీరారెడ్డి, సంతోష్ కుమార్, చందు వర్ధన్, తేజ్ కుమార్, రమ్యశ్రీ, అయిత్తరప్ప, పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకలకు హాజరుకావాలని పయ్యావుల శ్రీనివాసులుకు ఆహ్వానం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : చారిత్రాత్మక బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మాఘమాసాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 3, 4వ తేదీలలో నిర్వహించే రథసప్తమి వేడుకలకు హాజరుకావాలని సత్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి సేవా సమితి ప్రతినిధులతో కలిసి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కి ఆహ్వానం పలికారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి అనంతపురంలోని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహానికి వెళ్లి ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులతో కలిశారు. బూదగవిలో ఫిబ్రవరి 3, 4వ తేదీలలో జరిగే రథసప్తమి వేడుకలకు రావాలని కోరారు. రథసప్తమి వేడుకలకు సంబంధించి ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రథసప్తమి వేడుకల్లో పాల్గొని సూర్యనారాయణ స్వామి ఆశీర్వచనం తీసుకొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించాలని సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు రామస్వామి, భీమన్న, నాగేంద్ర, అఖిల్, బాలు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## యత్వా ఎనర్జీ సొల్యూషన్స్‌తో
# జేఎన్టీయూఏ ఎంఓయు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం సెమినార్ హాల్లో యత్వా ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్ల విద్యార్థులకు ఎంతో మంచి జరుగుతుందని, అదేవిధంగా విద్యార్థులకు సెమినార్లు వర్క్ షాప్ లు షార్ట్ టర్న్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లను నిష్ణాతులైన ఇండస్ట్రీ ఎక్స్పర్ట్స్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటెన్సివ్ రీసెర్చ్ కొలాబరేషన్ కన్సల్టెన్సీ ప్రాజెక్టులు ఇవ్వనున్నారని తెలిపారు. యత్వా ఎనర్జీ సొల్యూషన్స్ డైరెక్టర్ రవి మారుతి రెడ్డి (1980-84 కళాశాల పూర్వ విద్యార్థి) మాట్లాడుతూ ఈ ఉపాధ్యక్షుడు చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎలక్ట్రికల్ విభాగంలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ప్లేస్మెంట్ వస్తాయని ఎలక్ట్రికల్ లైన్స్ టెస్టింగ్ పైన తర్ఫీదు ఇస్తామన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి యాత్వా డైరెక్టర్ రవి భారతి రెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. డాక్టర్ రామశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం విజయ్ కుమార్, ఆచార్య సుజాత ఆచార్య కిరణ్మయి ఆచార్య విశాలి హెచ్వోడి డాక్టర్ ఎం రామ్ శంకర్ రెడ్డి, డాక్టర్ అంకారావు డాక్టర్ జితేంద్ర గౌడ్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ శ్రీనివాసులు మాజీ ఆచార్యులు శంకర్, రమణమూర్తి, ఏ ఈ ఈ శ్యాంబాబు, యాత్వ నీలాంజనేయులు బోధన బోధ నేతర సిబ్బంది పవర్ హౌస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4న
## పెన్నహోబిలంలో రథసప్తమి వేడుకలు

### ఉదయం 11గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసిం హస్వామి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీన రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నారు. రథసప్తమి, స్వామి కళ్యాణోత్సవం సంబంధించి ఆహ్వాన పత్రికలను దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండురావ్, ఆలయ సిబ్బందితో కలిసి శనివారం ఆవిష్కరించగా, తెదేపా మండల కన్వీనర్ ఎన్. విజయభాస్కర్, రేగాటి నాగరాజు, నెట్టెం రాంబాబు, మారెన్న, జంగడి గోవిందు సుంకు రత్నమ్మ, పార్టీ శ్రేణులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. రథసప్తమి వేడుకలకు సంబంధించి వివరాలను దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు విలేకరులకు వెల్లడించారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా వేకువ జామున 5 గంటల నుండి 6 వరకు నరసింహ స్వామి వారికి, శ్రీ లక్ష్మీ అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అనంతరం ఉదయం 8 గంటల నుంచి 10 వరకు స్వామివారికి సహస్రనామార్చన, తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు సూర్య ప్రభ వాహనం, గో వాహనం, హనుమంత వాహనం, గరుడ వాహనంలో ఆలయ పురవీధుల వెంబడి విహరించనున్నట్లు చెప్పారు. తదనంతరం స్వస్తిశ్రీ క్రోధీనామ సంవత్సరం మాఘ శుక్లసప్తమి 2025 ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీమత్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు చెప్పారు. చివరిగా సమస్త భక్తజనానికి స్వామివారి తీర్థ ప్రసాద వితరణ ఉండునని తెలిపారు. జిల్లావ్యాప్తంగా భక్తులు స్వామివారి కళ్యాణ వేడుకకు పెద్ద ఎత్తున హాజరై, సతీ సమేత నరసింహస్వామిని ఆశీర్వదించి, వారి కృపను పొందాలని దేవాలయ కార్యనిర్వహణ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, తెదేపా నాయకులు గుర్రం నరేష్, మాజీ ఎంపీటీసీ చలపతి, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, ప్యాలిపి నరేష్, జగదీష్, బోయ నాగరాజు, ఎర్రి స్వామి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### పలు పాఠశాలల్లో అవగాహన సదస్సులు
### ఓటు విలువను చెప్పిన అధికారులు
### 80 ఏళ్లు దాటిన వృద్ధ ఓటర్లను సన్మానించిన తహసీల్దార్, కమిషనర్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాటిందని తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ స్థాయి అధికారులు, బీఎల్ఓ లు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. 80 ఏళ్లు నిండిన వృద్ధఓటర్లను సన్మానించారు. 18 ఏళు నిండి ఓటుహక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపుకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి వందశాతం ఓటర్లు నమోదు కావాలని తెలిపారు. భవిష్యత్తులో దేశానికి దిశానిర్దేశకులు, నవభారత నిర్మాణానికి మార్గదర్శకులు నేటి యువత అన్నారు. కావున 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకులు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే మీ పరిసరాలు, గ్రామాలు, వార్డుల్లో ఓటరు గా నమోదు చేసుకోని వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవడంపై ప్రతి ఒక్కరినీ చైతన్య పరచాలని ఆయన కోరారు. సన్మానగ్రహీత, సీనియర్ సిటిజన్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రామాంజినేయులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు కావడం ఆందోళనకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండడంతో పాటు, ఓటు వినియోగం వందశాతం జరిగేలా అందరిలో చైతన్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీటీ సుజాత, డిప్యూటి తహసీల్దార్ సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది, బీఎల్ ఓలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో సచివాలయ సిబ్బంది ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని రాయదుర్గం రూరల్, గుమ్మగట్ట, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో ఆయా తహసీల్దార్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# మద్యం బాటిల్ కలకలం

- కార్యాలయం బయట యథేచ్ఛగా సిట్టింగ్ వేసి మద్యం తాగిన వైనం
- ఆసుపత్రిలో అపవిత్రం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- నిత్యం పర్యవేక్షణ ఉన్నా దౌర్భాగ్య పరిస్థితి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలోనే ఇలాంటి దారుణం






**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే దేవాలయం తో సమానం. కానీ ఇక్కడి ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణితో ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన కార్యాలయం బయట శుక్రవారం రాత్రి మద్యం సేవించి సిట్టింగ్ వేసిన వైనం శనివారం ఉదయం బయటపడింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉండడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వ్యవహారంతో వారి నిస్సహాయ స్థితికి ఇది నిదర్శనంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 100కు పైగా సెక్యూరిటీ సిబ్బంది వారికి ఉన్నతాధికారులు నిత్యం పర్యవేక్షణ ఉన్నప్పటికీ ఏకంగా యదేచ్ఛగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ప్రధాన కార్యాలయం ఎదుట మద్యం సేవించి జల్సాలు చేస్తున్నారు అంటే పరిస్థితి ఎంత దారుణంగా మారిందని ఇట్టే అర్థమవుతుంది.

### నిత్యం పర్యవేక్షణ ఉన్న దౌర్భాగ్య పరిస్థితి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వందకు పైగా సెక్యూరిటీ సిబ్బందితో 24 గంటల పాటు నిత్యం పర్యవేక్షణ ఉంటున్నారు. వారికి ప్రతి నెల దాదాపుగా 25 లక్షల మేర బిల్లులను చేసి అప్పనంగా కట్టబెడుతున్నారు. అయితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం చోరీలు ద్విచక్ర వాహనాల దొంగతనాలు, మద్యం మత్తులో తూగుతున్న వారు, మద్యం సేవించి తందనాలు చేస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. లక్షలకు లక్షలు సెక్యూరిటీ సిబ్బందికి అప్పనంగా కట్టబెడుతున్న ఆసుపత్రి వర్గాలు కనీసం వారి వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి పూర్తిగా దయనీయంగా మారింది. ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉన్న కేవలం ఉన్నతాధికారులకు జెడ్ ప్లస్ కేటగిరి పరిరక్షణ అందించి అదే పర్యవేక్షణగా చేతులు దులుపుకుంటున్నారు. సెక్యూరిటీ సిబ్బంది తమ సెక్యూరిటీ విధులను మరిచి కేవలం ఉన్నతాధికారుల మన్ననలు పొందేందుకు దౌర్భాగ్య పరిస్థితికి దిగజారి పోయారు. కార్యాలయంలో అటెండర్ కంటే అధ్వాన్న స్థితిలో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో వారు సెక్యూరిటీ పనిని మానుకొని మిగతా అన్ని పనులలోను వారే కీలకంగా వ్యవహరిస్తున్నారు.

మామూళ్ల మత్తులో తూగుతున్న ఉన్నతాధికారులు వారి విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఆసుపత్రిలో నెలకొని ఉందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారి వర్గం కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు తప్ప ఆసుపత్రి ప్రయోజనాలను ఎప్పుడో మరిచిపోయారని దీంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలపొందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన కార్యాలయం వద్ద మద్యం బాటిళ కలకలం రేపడంతో అధికారులలో ఇప్పటికైనా మార్పు వస్తుందా లేక అప్పనంగా సెక్యూరిటీ సిబ్బందికి ప్రతినెల లక్షలకు లక్షలు పోసి ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేస్తారా అంటూ విమర్శిస్తున్నారు.

## ఆధునిక సాంకేతికతతో
# పశు వైద్య సేవల అమలు

### ఉరవకొండ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ జి. వెంకటేష్ .





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతికతతో తక్కువ సమయంలో ఎక్కువ పశువులకు వైద్యం అందించడంతో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల ఆరోగ్యం మెరుగు పడుతుందని, దీంతో పునరుత్పత్తి సామర్థ్యం పెరగడంతో పాటు పాలు, గుడ్లు, మాంసం తదితర పశుత్పత్తుల దిగుబడి పెరిగి అంచెంచెలుగా రాష్ట్ర స్థూల ఆదాయం పశుసంవర్ధక శాఖ ద్వారా పెంచే దిశగా ఉరవకొండ డివిజన్ పశుసంవర్ధక శాఖ అడుగులు వేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ ఉరవకొండ డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ జి వెంకటేష్ తెలిపారు . మండల పరిధిలోని షేక్షాన్నిపల్లి గ్రామంలో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఉరవకొండ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ జి వెంకటేష్ మాట్లాడుతూ పశు వైద్య సేవలలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా డ్రోన్ల వినియోగాన్ని పైలెట్ ప్రాజెక్టుగా పశు వైద్య శిబిరాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా పాలు, పశు మాంసం, గుడ్లను, పశువులలో పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతూ రాష్ట్ర స్థూల ఆదాయాన్ని పెంపొందించే దిశగా రెండంకెల వృద్ధి, విజన్ 2047 , వికసిత్ ఆంధ్ర మొదలగు అంశాలను లక్ష్యాలుగా పెట్టుకుని పశుసంవర్ధక శాఖలో ఆధునిక సాంకేతికతను జోడించి డివిజన్లో అమలవుతున్న జంతు సంక్షేమ ప్రక్షోత్సవాలు, పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలు 2025 జనవరి 14వ తేదీ నుంచి 30 వరకు, 2025 జనవరి 20 నుంచి 31 వ తేదీ వరకు డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశువులలో పిడుదులు, గోమర్ల నివారణకు ఆధునిక సాంకేతిక వినియోగించి డ్రోన్ల సహాయంతో ముందు పిచికారి విధానాన్ని జంతు సంక్షేమ పక్షోత్సవాలు, పశు ఆరోగ్య శిబిరాలలో అమలు చేస్తూ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పెద్దన్న , డాక్టర్ ఉమామహేశ్వర, డాక్టర్ శర్మ, డాక్టర్ శ్రీవిద్య పశుపోషకులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఉప సంచాలకులు డాక్టర్ జి వెంకటేష్ తెలిపారు.

# ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారాన్ని అందుకున్న అనంతపురం జిల్లా ఎస్పీ

## విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా ప్రదానం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** 2024వ సం., ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ పారదర్శకతతో ఎన్నికలను నిర్వహించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు ఎస్పీ గారిని "ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం" కు ఎంపిక చేశారు. ఈనేపథ్యంలో ...విజయవాడ నందు జరిగిన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్, ఏ.పి. డా. శ్రీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారాన్ని అందుకున్నారు.

# పెండింగ్ బిల్లుల సమాచారం ఇవ్వండి

## – టిడిపి మండల కన్వీనర్

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా 2014 – 19 మధ్య నీరు–చెట్టు , సిసి రోడ్లు ఇతర పనులకు సంబంధించిన బిల్లులైతే పెండింగ్లో ఉన్నాయో వాటి వివరాలను సోమవారం 10 గంటలకు మండల టిడిపి కార్యాల యంలో నాయకులు అందించాలని మండల కన్వీనర్ జయచంద్ర తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించే వెసులుబాటు కల్పిస్తారని అందుకోసమే పెండింగ్లో ఉన్న బిల్లులు వివరాలను అందించాలని కోరారు.

# అపరిశుభ్రతకు నిలయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ వార్డు వద్ద అపరిశుభ్రతకు నిలయంగా మారింది. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం ఇస్తానుసారంగా వ్యవహరిస్తుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు జెండా కట్ట వద్ద ఏర్పాట్లు చేసేందుకు వచ్చిన శానిటరీ సిబ్బంది అక్కడి అపరిశుభ్రత నెలకొని ఉండడంపై ఉన్నతాధికారులకు నివేదించారు. వారు ప్రతిరోజు ఆయా వార్డులలో తిరిగి కేవలం అలా వచ్చాం ఇలా వెళ్ళాం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం రోజు రోజుకు దౌర్భాగ్యంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాదిది దౌర్భాగ్య ఆసుపత్రి అంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఆస్పత్రి కమిటీ సభ్యునికి శుభాకాంక్షలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోనంకి గంగారామ్ కు శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**



18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా పేరు నమోదు చేసుకోవడం బాధ్యతగా గుర్తించాలని , అర్హత కలిగిన వారు తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని ఎన్నికల బూత్ లెవెల్ అధికారి డి సుధాకర్ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదుపై అవగాహన పెంచే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్, తెలుగు వెలుగు సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భారత పౌరులు ప్రతి ఒక్కరు ఓటు పై అవగాహన పెంచుకుంటే తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి ఓటు హక్కు పై అవగాహన కల్పించడమే కాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు కోసం పేరు నమోదు చేసుకోవాలన్నారు. అందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రచారం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఓటు పై అవగాహన నిమిత్తం విద్యార్థులతో పాటు స్కూల్ సిబ్బంది అందరూ ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూల్ హెడ్ మాస్టర్ మిద్దె మురళీకృష్ణ 64, 65,70, 72 ఎన్నికల బూత్ ఆఫీసర్స్ ప్రసన్నలక్ష్మి, హర్షిత భాను, రవికుమార్ , ఫర్హాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా టీడీపీ సీనియర్ నాయకుడు గంగారాం

**– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి, టీడీపీ నాయకులు – పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తా.. గంగారాం**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా సర్వజనాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా టీడీపీ సీనియర్ నాయకుడు కోనంకి గంగారామ్ నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరిస్తూ.. అందరికీ నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి గంగారాంకి సూచించారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ.. తనకు దక్కిన ఈ అవకాశాన్ని ఒక పదవిలా చూడనని.. ఇది నాపై పెట్టిన బాధ్యతగా భావిస్తానన్నారు. పేద ప్రజలకు వైద్యం విషయంలో సాయం చేసే ఒక గొప్ప అవకాశం వచ్చిందన్నారు. ఆసుపత్రిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి, పేదలకు ఇంకా మెరుగైన వైద్యం అందించేందుకు ఏం చేయాలన్న అంశాలపై దృష్టిసారిస్తానన్నారు. తనకు ఈ అవకాశం వచ్చేలా చూసిన ఎమ్మెల్యే దగ్గుపాటికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు



తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టీడీపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, జిల్లా టిడిపి అధికార సరిపూటి రమణ, పార్లమెంటు మీడియా కో ఆర్డినేటర్ కూచి హరి, నాయకులు నెట్టెం బాలకృష్ణ, గోపాల్ గౌడ్, చేపల హరి, బండి కాశీ విశ్వనాథ్, జోగి రాజేంద్ర, ఈడిగ నాగభూషణం, వడ్డే వెంకటేష్, పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం...




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ర్యాలీని హిందూపురం తహసిల్దార్ జి వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్, 157– హిందూపురం అసెంబ్లీ నియాజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ మరియు సంయుక్త కలెక్టర్ శ్రీ సత్య సాయి జిల్లా వారి ఆదేశాల మేరకు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హిందూపురంలోని బాలాజీ జునియర్ కాలేజీ విద్యార్థులచే ర్యాలీని హిందూపురం తహసిల్దార్ జి.వెంకటేష్ , మునిసిపల్ కమీషనర్ సంగం శ్రీనివాసులు, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి, సెరికల్చర్ ఏడి సురేష, అధికారులు, పుర ప్రముకుల అధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించి తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి మీదుగా ఓటర్ల అవగాహనా కార్యక్రమం ర్యాలీని నిర్వహించడం జరిగింది. తదనంతరం ర్యాలి ప్లకార్డులతో నిర్వహించి ఓటును మించి ఏమీలేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే స్లోగన్ ను చదివి వినిపించి ఓటర్ల ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ సందర్భంగా ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సెరికల్చర్ ఏడి సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య దేశములో తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకొనే అవకాశం ఓటు ద్వార ప్రతి ఒక్కరికి హక్కు కలదని తెలిపారు. 18యేళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని వారికోసం ఫారం 6 అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తహసిల్దార్ జి.వెంకటేష్, మునిసిపల్ కమీషనర్ సంగం శ్రీనివాసులు, సెరికల్చర్ ఏడి సురేష్, డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.అమరేంద్ర, ఎన్నికల సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, హిందూపురం అర్బన్ మరియు రూరల్ లోని బూతు స్థాయి అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా.. హనుమంత్ రెడ్డి

**– నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట**




అమడగూరు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్య సాయి జిల్లా యాక్టివ్ కార్యదర్శి అమడగూరు మండలానికి చెందిన హనుమంత్ రెడ్డి ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పుట్టపర్తి లోని మాజి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా బాధ్య తలు చేపట్టిన నాయకులను మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభినందిం చారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచులు సురేందర్ రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరం వ్యాపార పరంగా విస్తరిస్తోంది

**– ఇక్కడ వ్యాపారాలు, చిన్నపాటి ఇండస్ట్రీస్ స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉంది**

**– విజేత సూపర్ మార్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరం వ్యాపార పరంగా విస్తరిస్తోందని... ఇక్కడ వ్యాపారాలు, చిన్నపాటి ఇండస్ట్రీస్ స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్డులోని మైత్రివనం హోటల్ వద్ద విజేత సూపర్ మార్కెట్ 114వ బ్రాంచ్ ప్రారంభోత్సవం లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ లతో కలిసి ఆయన మార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నాకు 1999 నుంచి విజేత సూపర్ మార్ట్ గురించి తెలుసున్నారు. హైదరాబాదులోని చందానగర్ లో మొదటి బ్రాంచ్ ను ప్రారంభించారన్నారు. ఈ బ్రాంచ్ వ్యవస్థాపకులు జగన్మోహన్ రావు నాణ్యతకు, నమ్మకానికి బ్రాండ్ గా ఉండే వారన్నారు. ఇప్పుడు ఆయన కుమారుడు సందీప్ ఆధ్వర్యంలో ఇక్కడ మార్ట్ ఏర్పాటు చేశారని నగర ప్రజలకు నాణ్యమైన సరుకులు




అందించాలని సూచించారు. అనంతపురం నగరం రోజురోజుకు విస్తరిస్తోందని... అందుకే ఇక్కడ కార్పొరేట్ కంపెనీలు వాటి వ్యాపారాలను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

# బీసీ బాలికల వసతి గృహానికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు





**-మంత్రి సత్యకుమార్ చొరవ పట్ల విద్యార్థినిలు హర్షం**
**-ప్రారంభించిన కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ కుమార్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఎస్సీ బాలికల వసతి గృహంలో తాగునీటి సమస్యను మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిష్కరించడం ప్రశంసనీయమని ఆ కార్యాలయం హరీష్ కుమార్ పేర్కొన్నారు. బిసి బాలికల గృహానికి సిఎస్ఆర్ నిధుల ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంటును మంత్రి సత్య కుమార్ యాదవ్ మంజూరు చేయించారు. వాటర్ ప్లాంట్ ను శనివారం మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,ఈ ఆర్ఓ వాటర్ ప్లాంటు ప్రారంభం ద్వారా వసతి గృహంలోని విద్యార్థినులకు శుద్ధమైన, పరిశుభ్రమైన తాగు నీరు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది చాలా కీలకమైన ఒక అడుగు అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సామాజిక సంక్షేమంపై ప్రాధాన్యతనిస్తుంది. ఈ తరహా కార్యక్రమాలు ఆరోగ్యం మరియు విద్య విషయంలో విద్యార్థులకు సక్రమమైన వనరులను అందించడంలో భాగంగా తీసుకోవడమే కాకుండా, వారి భవిష్యత్తుకు నూతన మార్గాలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. అలాగే విద్యార్థినుల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని రాబోయే రోజుల్లో మరిన్ని ప్లాంటులు, సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సంకల్పంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, విద్యార్థులు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, బిజెపి నాయకులు శ్యామ్ రావ్, డోలా రాజారెడ్డి, సాకే ఓబ్లేస్, బిల్లే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం రూపకల్పనలో అంబేద్కర్ కృషి మరువలేనిది



**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు.**

**ధర్మవరం మేజర్ న్యూస్:** సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం పట్టణంలోని 5వ వార్డులో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "డా. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి భారత రాజ్యాంగం రూపకల్పనలో మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో కీలకమైన పాత్ర పోషించారు. ఆయన సత్యం, న్యాయం, సమానత్వం పట్ల చూపించిన కట్టుబాటు, భారత రాజ్యాంగంలో ప్రతిపాదించిన అవకాశ సమానత్వం వంటి సిద్ధాంతాలు ప్రతీ భారతీయుని జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఇది ఆయన అనితరసాధ్యమైన కృషి అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువల ప్రబల దృష్టిని నిర్దేశించాయి. ఈ కార్యక్రమంలో 5వ వార్డు బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, శ్యామ్ రావు,జింకా రామాంజినేయులు, వడిత్య సోమ్లా నాయక్, భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్,గోవిందు కుమార్,చెన్న నారాయణమ్మ, బాను, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది - ఆర్డీవో




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటు హక్కుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అంతేకాకుండా ఓటు హక్కుతో కలిగే ఉపయోగాలు కూడా తెలుసుకొనే అవకాశం తో పాటు చక్కటి అవగాహన కలుగుతుందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఓటర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని 26 మంది మహిళలచే ముగ్గుల పోటీలను నిర్వహించారు. దీంతోపాటు పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాల, శ్రీనివాస డిగ్రీ కళాశాల సత్య కృప డిగ్రీ కళాశాల శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులచే నాటిక, స్పీచ్, పాటలు, డ్యాన్సు లాంటి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. సీనియర్ సిటిజన్ అయినా నరసమ్మ, రామలక్ష్మమ్మ, పుల్లన్న, దివ్యాంగులైన మల్లికార్జున, పార్వతమ్మ, ఊర్మిళ లను పూల మాలలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా 18-19 సంవత్సరాలు గల నూతన యువ ఓటర్లకు నూతన ఓటర్ కార్డ్ ఐడి లను పంపిణీ చేశారు. తదుపరి పట్టణంలో ర్యాలీ ప్లే కార్డులతో, ఓటర్ నినాదాలతో నిర్వహించారు. అనంతరం మానవహారముగా ఏర్పడి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ ఓటరు గుర్తింపు కార్డు రాష్ట్ర అభివృద్ధికి కీలకమవుతుందని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన శివకుమారి (ప్రథమ బహుమతి), రెండవ బహుమతి ఇంద్రజ, మూడవ బహుమతి వాణి నగదు బహుమతితోపాటు సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ కళాశాలలు ఈ ఓటర్స్ డే లో పాల్గొని వివిధ కార్యక్రమాల యొక్క నిర్వహణలో ప్రధానంగా వచ్చిన శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలకు, సెకండ్ ప్రైజ్ గా శ్రీ సాయి డిగ్రీ కళాశాల, మూడవ ప్రైజుగా సత్య కృప డిగ్రీ కళాశాలకు షీల్డ్ తో పాటు సర్టిఫికెట్లను వారు పంపిణీ చేశారు. వ్యాఖ్యాతగా హిందీ టీచర్ వేణుగోపాల్ యొక్క ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎమ్మార్వో నటరాజ్, తాడిమర్రి ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి, ముదిగుబ్బ ఎమ్మార్వో నారాయణస్వామి, బత్తలపల్లి ఎమ్మార్వో స్వర్ణలత, ఎలక్షన్ ఇడిటిగా ఈశ్వరయ్య సీనియర్ అకౌంటెంట్ రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ధర్మవరం నూతన డీఎస్పీ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం సబ్డివిజన్ పరిధిలోని సీఐలు, పోలీసులు పట్టణంలోని ప్రదాన రహదారుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంబించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ....రహదారి భద్రత అందరి బాధ్యతగా వ్యవహరించాలని ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెంట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు.రోడ్డు నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. కావున రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వన్ టౌన్, టూటౌన్, రామగిరి సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, శ్రీదర్, ఎస్ఐలు, ఏఎస్ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కబడ్డీ,క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎడ్యుకేషన్ సెక్రటరీలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో సచివాలయ ఉద్యోగులకు కబడ్డీ, క్రికెట్ పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో సచివాలయ అమినెటీస్, ఎడ్యుకేషన్ సెక్రటరీలు తలపడ్డారు. ఇందులో ఎడ్యుకేషన్ సెక్రటరీలు విజేతలుగా నిలిచారు. వీరికి గణతంత్ర దినోత్సవం రోజు బహుమతులు అం దజేయనున్నట్టు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతులమీదుగా అందజేయనున్నట్టు సచివాలయ ఉద్యోగులు తెలిపారు.

## 27 నుండి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పున పరిశీలన

**తాడిమర్రి. మేజర్ న్యూస్ :** తాడిమరి మండల కేంద్రంలో శనివారం నాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ వి రంగారావు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెల 27 నుండి 29 వరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పున పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ మూడు రోజులు పింఛన్ దారులు ఆరోగ్య పరిస్థితులు అలాగే వారి ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలను పున పరిశీలన చేయడానికి వైద్యుల బృందం పింఛన్ దారులు కుటుంబాలను సందర్శిస్తున్నట్లు ,అదేవిధంగా పింఛన్ దారులు ఇంటి వద్దనే ఉండి వైద్యుల బృందానికి సహకరించవలసిందిగా తెలిపారు .27న నార్సింపల్లి ,పిన్నదరి ,కునుకుంట్ల 28న తాడిమర్రి 1, తాడిమర్రి 2, ఎం అగ్రహారం ,29న ,పెద్దకోట్ల ,దాడి తోట 1 ,దాడితోట, గ్రామాలలో పింఛన్లు పున పరిశీలన ఉంటుందని తెలియజేశారు.

## గోరంట్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో గ్రామ సభలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలములోని ఎన్హెచ్ 342 నిర్మాణం కొరకు కోసం భూ సేకరణ ద్వారా భూమిని తీసుకొంటున్న భూ యజమానులతో మందలపల్లి, గోరంట్ల, మల్లాపల్లి మరియు బూదిలి గ్రామముల యందు గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. రెవెన్యూ డివిజనల్ అధికారి, పుట్టపర్తి వారు మందలపల్లి గ్రామములో జరిగిన గ్రామ సభలో పాల్గొనడం జరిగినది. గ్రామ సభ నందు భూ నిర్వాసితుల వివరములు తెలియజేయడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటూ ఇద్దరు కుమారులు అంగవైకల్యంతో జన్మించడంతో ఆ చిన్నారులకు ఆలనా పాలన చూసుకుంటూ ఏ పనికి వెళ్లలేక ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సూర్య ప్రకాష్ కుటుంబ సభ్యులను లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమా నందన్ పరామర్శించి పిల్లల ఆరోగ్యం పై ఆరా తీశారు. తక్షణ సాయం కింద 10వేల రూపాయలు నగదును కుటుంబ సభ్యులకి అందజేశారు. మానవత్వంతో స్పందించిన చైర్మన్ కు స్థానిక సర్పంచ్ ఆదినారాయణతో పాటు ఎస్సీ కాలనీ యువత అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో చిన్నారులకు ఎలాంటి వైద్య సదుపాయమైన అందించడానికి తన వంతు సహకరిస్తానని చైర్మన్ రమానందన్ తెలిపారు.

## హెల్మెట్, సీట్ బెల్ట్ తోనే వాహనాలు నడపాలి - ధర్మవరం డిఎస్పి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ సీటు బెల్టుతో వాహనాలు నడపాలని డి.ఎస్.పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి తో పాటు సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పట్టణ పురవీధులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించి నడపరాదని, సెల్ఫోన్లో డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్లకు టూవీలర్లు ఇచ్చి వాహనాలను నడిపించినచో, తల్లిదండ్రులకు జరిమానా విధించి కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, సీఐ రెడ్డప్ప, రామగిరి సీఐ శ్రీధర్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తా చాటిన శ్రీ జ్ఞాన సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : 15వ జాతీయ డాన్స్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ 2025 పంజాబ్ రాష్ట్రంలో ఘర్షంకర్ నందు ఈ నెల 19, 20వ తేదీల్లో జరిగాయి. ఈ ఛాంపియన్షిప్ నందు ఏపీ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా రాష్ట్రస్థాయిలో ఎంపికైన 15 మంది విద్యార్థులను జాతీయ స్థాయి కి పంపడం జరిగిందని, ఈ ఛాంపియన్షిప్ నందు వివిధ కేటగిరీలలో 8 మంది విద్యార్థులు సత్తా చాటారని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ డా.మురళీకృష్ణ తెలిపారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి, శ్రీ సత్య సాయి జిల్లా నుండి శ్రీ జ్ఞాన సాయి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు శివ సుబ్రహ్మణ్యం 6వ తరగతి (బాలీవుడ్ స్టైల్) జూనియర్స్ -2 క్యాటగిరిలో ప్రథమ స్థానం, బద్రీనాథ్ 5వ తరగతి (బాలీవుడ్ స్టైల్) జూనియర్ -2 క్యాటగిరిలో ద్వితీయ స్థానం పొందారని ఏపీ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ కోచ్ మనోహర్ తెలిపారు. ఆ తర్వాత జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులను శ్రీ జ్ఞాన సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండంట్ కె క్రిష్ణ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలో గల చాపార్లపల్లి గ్రామంలో శనివారం రోజు రెడ్డి కులస్తుల ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో జ్యోతులను తయారుచేసి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద స్థాపించిన యోగి వేమన విగ్రహం వద్దకు వెళ్లి విగ్రహం చుట్టూ జ్యోతులతో ప్రదక్షిణలు చేసి అనంతరం పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగినది.

# బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం



అగళి మేజర్ న్యూస్: మండలంలోని బిసి, ఈ బీసీ బ్రాహ్మణ, వైశ్య,కాపు,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు ఓబి ఎంఎంఎస్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. ఈ రుణాలకు 21 ఏళ్ల నుండి 60 ఏళ్ల లోపు వారు మాత్రమే అర్హులని, ఒక్కో యూనిట్ విలువ రూ 2 లక్షల నుండి 5 లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రధానమంత్రి జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటు కోసం కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. బి ఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు.

# కల్యంలో శుద్ధ జల కేంద్రం ప్రారంభం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా మూతపడిన శుద్ధ జల కేంద్రానికి మరమ్మత్తులు చేయించి, త్వరితగతిన శుద్ధ జల కేంద్రానికి నూతన రూపురేకులు మార్చి , శనివారం అట్టాసంగా ప్రారంభించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనంజయ. గ్రామంలో ఇతర గ్రామాల నుంచి వచ్చే ఆటోలో శుద్ధ జల నీరును వాడుకునేవారు. అయితే వైకాపా ప్రభుత్వం మునుపున శుద్ధ జల కేంద్రానికి మరమ్మత్తులు రావడంతో అప్పుడు పట్టించుకోకపోవడంతో కేంద్రాని మూతపడ్డాయి. దీంతో నూతనంగా మండలానికి విచ్చేసిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ చొరవతో తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞ అభివందనాలు తెలియజేశారు.

# ఓటు హక్కు వజ్రాయుధం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఓటు హక్కు వజ్రాయుధమని ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని తాసిల్దార్ షాబుద్దీన్ పేర్కొన్నారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుక్కపట్నంలో విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించి తేరు కూడలి నందు మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు యొక్క గొప్పతనం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్ ,డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు, వీఆర్వోలు సురేష్, ఆంజనేయులు, పెద్దన్న రామ్మోహన్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఓబులేష్ , పిడి నాగరాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కళానిధి విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించండి

**పుట్టపర్తి రూరల్ మేనేజర్ న్యూస్ :** కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామానికి చెందిన కవి,రచయిత, గొప్ప సాహితీవేత్త అయిన కళానిధి ( కొల్లప్ప) విగ్రహ ఏర్పాటుకు స్థలానికి కేటాయించాలని పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం అధికార ప్రతినిధి మారుతి రెడ్డి గ్రామ కార్యదర్శి గోపాల్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. కళానిధి ఒక దళిత కుటుంబంలో పుట్టి తను విద్యావంతుడై ఇతరులను విద్యావంతులు చేయడానికి ఎనలేని కృషి చేశారని, బ్రిటిష్ కాలంలోనే తలమర్ల గ్రామంలో ఎయిడెడ్ పాఠశాలను స్థాపించి ఎంతోమంది గ్రామస్తులను విద్యావంతులు, ఉద్యోగస్తులను చేశారని అంతమంది ఎదుగుదలకు కృషిచేసిన కళానిధి విగ్రహ ఏర్పాటు గ్రామానికి అవసరమని, నేటి యువతకు తన ఆశయాలు స్ఫూర్తి ఇవ్వాలని తులమర్ల లోని ప్రధాన కూడలిలో ఆయన విగ్రహ ఏర్పాటుకు పంచాయతీ స్థలం కేటాయించాలని గ్రామానికి చెందిన విశ్రాంతం ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు ,గోపాల్ రెడ్డి, నాగేంద్ర ,చిన్నయ్యలతో కలసి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రాంభూపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారుతి రెడ్డి మాట్లాడుతూ కులాల ప్రాతిపదిక పైన ఎంతోమంది విగ్రహాల ఏర్పాటు చేస్తున్న తరుణంలో మన గ్రామంలో పుట్టిన ఒక కవి విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని, గ్రామంలో పుట్టి చుట్టుపక్కల గ్రామాల అభ్యున్నతి కోసం



కృషి చేసిన మంచి కవి, రచయితకు మన గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని అందుకోసం సామాజికవేత్తలు, సాహితి ప్రియులు, కవులు రచయితలు ముందుకు రావాలని ఆయన కోరారు. తను రచించిన శంఖారావం, కత్తుల వేట, అప్పటిలో ఎంతో ప్రజాదరణ పొందాయని, తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవ మరవలేనిదని అప్పట్లో అనేక రచనలు ఎంతోమందిని, ఆకర్షింప బడ్డాయని , ఆయన విగ్రహ ఏర్పాటుకు తన సొంత నిధులు వెచ్చిస్తానని మారుతి రెడ్డి తెలిపారు. స్థలం మాత్రం గ్రామ పంచాయతీ వారు సూచిస్తే చాలని తెలిపారు.

# జై భీమ్ డైరీ ఆవిష్కరణ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఏపీ పి టి డి (ఆర్టీసీ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం కదిరి డిపో జై భీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను డిపో మేనేజర్ మీదుగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులతోపాటు సభ్యులు ఆర్.జి. నాయక్, గోపాల్ నాయక్, కేవీ రమణ, గోవిందప్ప, శంకర్ నాయక్, ఎస్ఎస్ రాములు, జివిన్ స్వామి, రమణప్ప, రామప్ప, సిసి రాములు గ్రాములు పాల్గొన్నారు.

# శ్రీశైలంకు బస్సు సర్వీస్ ప్రారంభం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఆర్టీసీ డిపో నుండి కదిరి నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ శుక్రవారం ప్రారంభించినట్లు కదిరి డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. కదిరి నుండి రాత్రి 7.30 గంటలకు బయలుదేరి పులివెందుల, తాడిపత్రి, నంద్యాల, ఆత్మకూరు, దోర్నాల మీదుగా శ్రీశైలం కు ఉదయం 07.00 గంటలకు చేరుతుందన్నారు. తిరిగి శ్రీశైలం లో రాత్రి 07.30 బయలుదేరి అదే మార్గంలో కదిరికి ఉదయం 07 గంటలకు చేరుకుంటుంది. ఈ సర్వీసుకు ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యం(www apsrtc online) ఉన్నట్లు తెలిపారు. కదిరి, చుట్టూ ప్రక్కల ప్రాంతవాసులు ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండలం జిల్లేడుగుంట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే, బూతన్న వైబిహళ్ళి సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్ వికాస్ వీఆర్ఏ శశికళ ఆధ్వర్యంలో పాఠశాల యందు ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే,బూతన్న మాట్లాడుతూ..దేశ అభివృద్ధిలో దోహదపడే పాలన వ్యవస్థకు దిక్సూచి ఓటరే ప్రజాస్వామ్య నిర్మాత తనే కనుక ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజల చేతిలో ప్రజాయుధం నేతల తలరాతలను మార్చే శక్తి ప్రజలకు ఇచ్చింది రాజ్యాంగకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు అనంతరం విద్యార్థులకు రంగుల క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్,సునీత,జి,కరియన్న పీ,ఇందిరమ్మ, ఎస్,లలితమ్మ,జి, రామాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

## – తహసిల్దార్



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం అని తహసిల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి యువత, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉన్న నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకుని, విధిగా ఓటు వేయాలని తెలిపారు. దేశ, రాష్ట్ర, గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వాలను ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవాలని తెలియజేశారు. ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తారీఖున ఓటర్ల దినోత్సవం గా జరుపుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు తహశీల్దార్ బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు కలిగి వుండాలని సూచించారు. అర్హత వుండి ఓటుహక్కు లేని వారు వెంటనే తమ ఓటును నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్ రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, వీఆర్వోఓ తాతయ్య,సోషల్ వెల్ఫేర్ అధికారి మధుసూదన్ , మహిళా పోలీస్ శిల్పా, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## – బిజెపి మండల అధ్యక్షుడు



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని బిజెపి మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కు సంబంధించి శనివారం మండలంలోని గౌకనపేటలో అంబేద్కర్ సేవలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షేక్ చాంద్బాషా, రమణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా..

**– భావోద్వేగంతో కంటతడి పెట్టిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**





తాడిపత్రి మేజర్ న్యూస్ : కౌన్సిలర్లకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి భావోద్వేగంతో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కంటతడి పెట్టారు.పట్టణంలోని పురపాలక కార్యాలయం నందు శనివారం మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాజీనామా చేసిన ఇద్దరు వైస్ చైర్మన్ లను జెసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారి సేవల ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వల్ల ఎవరైనా ఇబ్బంది పడి ఉంటే క్షమించాలంటూ భావో ఉద్వేగంగా ప్రసంగించారు. తాను ఏం చేసినా, ఎంత కటువుగా మాట్లాడినా అంతా తాడిపత్రి అభివృద్ధి కోసమే అన్నారు. తనకు ప్రత్యేకంగా ఏ అధికారులు, కౌన్సిలర్లు, సహచర నేతలపై కోపం లేదన్నారు. తనకు అంతా సన్నిహితంగా సహకరించిన మంచివారినని అన్నారు. వారి వల్లనే తనకు అంత మంచి పేరు వచ్చిందంటు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకు పేరు ప్రఖ్యాతలు వచ్చాయంటే కారణం వారి సహకారమే అని తెలిపారు. మున్సిపాలిటీని రానున్న రోజుల్లో అన్ని రకాలుగా అభివృద్ధి బాటలో నడిపిస్తానని,మూడు నెలల్లోనే సోలార్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అన్ని రంగాల్లో తాడిపత్రిని అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, ఇండియాలోనే తాడిపత్రిని నెంబర్ వన్ మున్సిపాలిటీగా తయారు చేస్తానని సభాముఖంగా తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ప్రేమిస్తే చంపేస్తారా..?

**– అబ్బాయి తల్లిదండ్రులపై అమ్మాయి బంధువుల దాడి**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : తమ కూతుర్ని ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి తీసుకెళ్లాడన్న నెపంతో అబ్బాయి తల్లిదండ్రులపై అమ్మాయి తరపు బంధువులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన శనివారం అనంతపురం నగరంలోని భవాని నగర్ లో చోటుచేసుకుంది. భవాని నగర్ కు చెందిన దిలీప్, అదే నగర్ కు చెందిన గురు కుమార్తె గత కొన్ని రోజుల నుంచి ప్రేమించుకుంటున్నారు అయితే శుక్రవారం నుంచి అమ్మాయి, అబ్బాయి, కనిపించకుండా పోవడం తో అమ్మాయి తరఫు బంధువులు దిలీప్ ఇంటిపై దాడికి తెగబడి దిలీప్ తల్లిదండ్రులు వాళ్ళ బంధువులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వాళ్లు ప్రేమించుకున్న సంగతి మాకు తెలియదు ఏదైనా ఉంటే పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని ప్రాదేయపడినా అమ్మాయి తరఫు బంధువులు గుజ్జల శివయ్య, రమణయ్య, దివాకర్, బ్రహ్మయ్య, రామంజి మరి కొంతమంది మాపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని దిలీప్ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరిగాక పోలీసులు వచ్చినప్పటికీ పోలీసుల పైన కూడా దౌర్జన్యం చేసి పోలీసుల చేతిలో ఉన్న లాఠీలను లాక్కొని తమపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళలతో సామూహిక కుంకుమార్చన..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ హర హర లలిత పరమేశ్వరి దేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం అశోక్ నగర్ హరహర దేవాలయంలో లోక కళ్యాణార్థం లలితా పరమేశ్వరి దేవి మహిళా మండలి, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చతుర్ధ వర్షా కోటి కుంకుమార్చన మహోత్సవ కార్యక్రమం 2000 మంది మహిళలతో ఘనంగా జరిగింది. ఆలయ రుత్వికులు మహిళలతో సంకల్పం చేయించిన అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## వాస్తవాలకు ... ప్రతిరూపం సూర్య దినపత్రిక

**– నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట**




అమడగూరు, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు ప్రచురించి సమస్యలను పరిష్కరించడంలో వాస్తవాలకు ప్రతి రూపమైన సూర్య దినపత్రిక మొదటి స్థానంలో నిలుస్తుందని పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా ప్రచురించి సూర్య దినపత్రిక ప్రజలు, పాఠకులు మన్ననలు పొందుతుందన్నారు. రాబోయే రోజుల్లో సూర్య దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమడగూరు జడ్పీటిసి శివ శంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ హనుమంత్ రెడ్డి, సర్పంచులు సురేందర్ రెడ్డి, రంగారెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, తుమ్మల బూత్ కమిటీ కన్వీనర్ నరేష్ రెడ్డి, యూత్ నాయకులు విజయ్ నాయక్ పాల్గొన్నారు.

## పెనుగొండ ముద్దుబిడ్డ...

**అంటూ కళాకారులతో కలిసి పాట పాడిన ఎమ్మెల్యే**

**పలువురిని ఆకట్టుకున్న మహత్తర సన్నివేశం...**



రామగిరి మేజర్ న్యూస్: పరిటాల రవీంద్ర 20 వ వర్ధంతి సందర్భంగా ఒక మహత్తర సన్నివేశం పరిటాల అభిమానులం దరినీ ఆకట్టుకుంది. ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉంటూ, ప్రజల కష్టాలను తీర్చుతూ అలుపెరుగని పోరాటం సాగిస్తున్న దీరవనిత ,రాప్తాడు రుద్రమదేవి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ శుక్రవారం వెంకటాపురం లోని తన స్వగృహంలో పరిటాల రవీంద్ర పాటలు పాడారు. పెనుగొండ ముద్దుబిడ్డ అనంతపురం అగ్గి రవ్వ అంటూ కళాకారులతో కలిసి చాలా అద్భుతంగా పాటను పాడారు. శ్రీరాములయ్య సినిమా పాటలను కూడా తనయుడు పరిటాల శ్రీరామ్ తో కలిసి పాటలను పాడి అభిమానులను ఉత్సాహపరిచారు. ఈ మహత్తర సన్నివేశం సోషల్ మీడియాలో పలువురిని ఆకట్టుకుంది.

## మున్సిపల్ కమిషనర్‌కు ఉత్తమ అవార్డు




ధర్మవరం టౌన్ న్యూస్‌బీబీ ధర్మవరం పురపాలక సంఘం కమిషనర్ ప్రమోద్ కుమార్ కి ప్రభుత్వం ఉత్తమ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా వారు విజయవాడలోని కళాక్షేత్రం–తుమ్మంపల్లి లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై, ఏపీ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ వివేక్ యాదవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని పొందడం జరిగింది. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు అని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ అవార్డు మా పురపాలక సంఘం అధికారులకు సిబ్బందికి అంకితమని తెలిపారు. వారి సహాయ సహకారాల వల్లే తాను ఈ అవార్డు పొందడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కదిరిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని వినతి



కదిరి, మేజర్ న్యూస్ : అనంతపురంకు విచ్చేసిన హైకోర్టు జడ్జి , జిల్లా పోర్టు ఫోలియో జడ్జి కె.శ్రీనివాసరెడ్డిని శనివారం కదిరి న్యాయవాదుల సంఘం తరుపున కలిసి కదిరి లో అదనపు జిల్లాకోర్టు ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనికి అయన సానుకూలంగా వారు స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగేంద్రరెడ్డి, న్యాయవాదులు సత్య నారాయణ గుప్తా, రవీంద్ర బాబు, భైరవ ప్రసాద్, రామస్వామి, సురేంద్ర చౌదరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దాం

**– జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం విమానాశ్రయం భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ హెూదాలో కలెక్టర్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయంలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ అధికారులు, విమానాశ్రయం నిర్వాహకుల మధ్య పరస్పర సహకారం ఉండాలని సమాచార బదిలీతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలు పెంచాలని సూచించారు. అనంతరం విమానాశ్రయం సిబ్బంది ఏర్పాటు చేసిన పవర్ ప్రజెంటేషన్ ను వీక్షించారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు వీఆర్వో సురేష్ పెద్దన్న ముత్యాలప్ప వీఆర్ఏ నాగభూషణ సూర్య రిపోర్టర్ జీవన గణేష్ తదితరులు పాల్గొన్నారు





## వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణులను వివాహానికి ఆహ్వానం పలికిన వైసీపీ నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు అంబేద్కర్ నగర్ వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణ సోదరుడు రామాంజినప్ప కుమారుడు సాయి సుమంత్ వివాహానికి హిందూపురం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త టియన్ దీపిక వేణును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చే అందజేసి వివాహానికి ఆహ్వానించారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్ నారాయణ 27వ వార్డ్ ఇంచార్జ్ నరసింహులు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## 18వ సారి రక్తదానం చేసిన ఎండిఎస్ అమన్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కర్నాటక కురుమలకుంటకి చెందిన కామ్రూన్ (అనీమియా) అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ కావాలని ఆల్ ఇందాక చారిటబుల్ ట్రస్ట్ వారి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ట్రస్ట్ అధ్యక్షుడు స్థానిక బ్లడ్ బ్యాంక్ నందు ఎండిఎస్ అమన్ 18 వసారి రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగా వందలాది మందికి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు ఎండిఎస్ పేర్కొన్నారు.

## నిసార్ అహమ్మద్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై నిత్యం గళం విప్పుతూ పోరాడిన నిస్సార్ అహమ్మద్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. శనివారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిషార్ అహమ్మద్ మృతదేహాన్ని సాకే హరి సందర్శించి నివాళులర్పించారు. సాకే హరి మాట్లాడుతూ.. నిషార్ అహమ్మద్ మూడు దశాబ్దాలగా ప్రజా సమస్యలపై ప్రత్యక్షంగా పాల్గొంటూ పరిష్కారం దిశగా అడుగులు వేసిన నిషార్ అహమ్మద్ మృతి చాలా బాధాకరమన్నారు. ఎంతోమందికి మనోధైర్యాన్నిస్తూ అండగా నిలిచిన వ్యక్తి ఆత్మహత్య చేసుకొని చనిపోవడం మరింత బాధ కలిగిస్తోందన్నారు.ఏది ఏమైనాప్పటికీ నిషార్ అహమ్మద్ ఆకస్మిక మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామకృష్ణ,నారాయణస్వామి,వెంకటేశు ,బాబు,కుళ్ళాయప్ప,గోవిందు పాల్గొన్నారు.

## మంత్రి వర్గం నుంచి నారాయణను తొలగించాలి

### - విద్యార్థి నేతల అమర్ యాదవ్, చక్రధర్ డిమాండ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కరవు ప్రాంతం అయిన అనంతపురం జిల్లాలో సంవత్సరానికి ఎంతో మంది పిల్లలు నారాయణ చైతన్య విద్యాసంస్థల ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న అధికారుల, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొన్న పాపాన పోలేదని ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్, ఎస్ వి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చక్రధర్ యాదవ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురంలో జరిగిన ఘటనపై విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ స్పందించకపోవడం చాలా బాధాకరమని, వెంటనే విద్యాశాఖ మంత్రి నారాయణ, చైతన్య వ్యవస్థలను రాష్ట్రం నుంచి బహిష్కరించాలన్నారు. అదేవిధంగా ఈ సంఘటనలకు కారణమైన నారాయణ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని, అధికారులను సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ వి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చక్రధర్ యాదవ్, ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ , తేజ ,ఎర్రి స్వామి, సాయి, గోవర్ధన్,చిదానంద, హరి ,మంజు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..

**హిందూపురం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర పార్టీ సూచన మేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ ,జాతీయ ఓటరు దినోత్సవము ను పురస్కరించుకొని కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు రాజ్యాంగ స్ఫూర్తిని చాటడం జరిగిందని అయితే 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ వారి స్వ ప్రయోజనాలకోసం 77 సార్లు రాజ్యాంగ సవరణ చేసిందని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 సంవత్సరాలలో కేవలం దేశ ప్రజల హితం కోసం 22 సార్లు మాత్రమే సవరణ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహం తో ప్రభుత్వాలను కూల్చి రాష్ట్రపతి పాలన విధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని కానీ ఒకసారి కూడా బీజేపీ ప్రభుత్వం అలా చేయలేదు. రాజ్యాంగాన్ని గౌరవించి ఒక్క ఓటు తక్కువ ఉన్న కారణంగా ప్రధానిగా ఉన్న వాజపేయి ప్రభుత్వాన్ని రద్దు చేసుకోవడం జరిగింది.కనీసం ఈరోజు అంబేద్కర్ గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడే ఈ కాంగ్రెస్ నాయకులు ఆనాటి ప్రత్యక్ష ఎన్నికల లో అంబేద్కర్ ని ఓడించడం, కనీసం వారి చిత్రపటాన్ని పార్లమెంట్ హెూల్ లో పెట్టలేదు. వారికి తగిన గౌరవం ఇచ్చి అంబేద్కర్ ని



గౌరవించి బిజెపి కూటమి ప్రభుత్వం లో భారతరత్న ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ జీవితం తో ముడిపడిన ప్రదేశాలను పంచతీర్థల ను అభివృద్ధి చేసి ఆయన ను గౌరవించు కోవడం జరిగిందని తెలియచేసారు . ఈ కార్యక్రమం లక్ష్మీపురం శక్తి కేంద్రం లో శక్తి కేంద్ర ఇంచార్జ్ పి. డి. పార్థ సారధి , 73,74,75 నందు 93 వ బూత్ నందు ఆదర్శ్ కుమార్ , 69,70 వ బూత్ నందు ఉదయ్ కుమార్ 98 వ బూత్ నందు టీ కే బాబు, 47,48,49 బూత్ నందు నరేష్ కుమార్ , 36 వ బూత్ నందు మోహన్,104 బూత్ నందు లక్ష్మణ్, 103 బూత్ నందు శ్రీనివాసులు ,101 వ బూత్ నందు గోవిందరాజులు , 93,94 బూత్ ల నందు శేఖర్,సునీల్ కుమార్ 25,26 వ బూత్ ల నందు బండి కిష్టప్ప , 55,56 వ బూత్ నందు మణికంఠ కార్యక్రమం చేయడం జరిగింది.

# క్యాట్ రెండవ లెవెల్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయ దుందుభి...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** డిసెంబర్ నెలలో నిర్వహించిన క్యాట్ రెండవ రౌండ్ ఫలితాలలో అనంతపురం జోన్ కు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా క్యాష్ అవార్డులను కైవసం చేసుకున్నారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2000 రూపాయల క్యాష్ ప్రైజ్ నలుగురు విద్యార్థులు, 1000 రూపాయల క్యాష్ ప్రైజ్ 167 మంది విద్యార్థులు, మొత్తంగా 1,75,000 రూపాయలు ప్రైస్ మనీ కింద గెలుపొందారని,గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు 739 మంది విద్యార్థులు, మెరిట్ సర్టిఫికెట్లు 672 మంది విద్యార్థులు సాధించారని, మొత్తంగా 1582 మంది విద్యార్థులు విజయభేరి మోగించారని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో మరి ఏ ఇతర విద్యాసంస్థ కూడా ఈ విజయానికి దరిదాపుల్లో లేరని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అకాడమిక్ ఫలితాలతో పాటు ఇలాంటి ప్రత్యేకమైన ఒలంపియాడ్ పరీక్షలలో కూడా విద్యార్థులకు తగినంత శిక్షణను ఇచ్చి విజేతలగా



తీర్చిద్దడం ఒక శ్రీ చైతన్య యాజమాన్యానికే సాధ్యమని అన్నారు. అత్యుత్తమమైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇవ్వడం వలన ఇంతటి ఘనవిజయం సాధ్యమైనదని తెలియ జేశారు. భవిష్యత్తులో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి అవసరమైన అన్ని ప్రణాళికలతో శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఎప్పుడూ కూడా ముందంజలో ఉంటుందని, ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని వారి జైత్రయాత్ర కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, తబసుమ్, నేత్రావతి, వెంకటేష్, కరీమ్ మరియు కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణ్, ఇర్షాద్, డీన్లు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి తరలిస్తున్న వాహనాలు పట్టివేత

పరిగి మేజర్ న్యూస్: అక్రమ మట్టి తవ్వకాలపై ఇరిగేషన్ డిఈ ఝుళిపించారు. పరిగి మండలం కోడిగెనహళ్లి బిందునగర్ చెరువులో శనివారం అక్రమంగా మట్టి తవ్వకాలు సాగిస్తున్న ఒక జేసీబీ 3ట్రాక్టర్లను పరిగి స్టేషన్కు తరలించారు. అయితే వివరాలు అడిగేందుకు పరిగి మండలం సంబంధించి పాత్రికేయులు చరవాణి ద్వారా సంప్రదించగా ఇరిగేషన్ డిఈ స్పందించడం లేదు అయితే మరి ఆ వాహనాలు మీద కేసు నమోదు చేశారా లేదా అని ఒక ప్రశ్నలాగే మిగిలిపోయింది. సీజ్ చేసిన వివరాలు ఎప్పటికప్పుడు పాత్రికేయులకు తెలియజేయడం వారి కర్తవ్యం. అయితే మరి ఎందుకు ఇరిగేషన్ డి ఈ వివరాలు తెలుపలేకపోవటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



అగళి మేజర్ న్యూస్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీయే గుప్తా డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణంలో ప్లే కార్డ్స్ లను చేత పట్టుకొని ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ ఊరేగింపుగ వాల్మీకి కూడలి వరకు వచ్చి ప్రజలతో కలిసి మానవహారం గా ఏర్పడి ప్రతి ఓటరు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు, ఆర్ ఐ చంద్రశేఖర రావు, సీనియర్ అసిస్టెంట్ గుర్రన్న, వీఆర్వోలు దొడ్డే గౌడ,నరసింహమూర్తి, చంద్రమౌళి, కుమారి,లావణ్య వరలక్ష్మి,కీర్తి రాజ్, మండల సర్వేయరు మారుతీ ప్రకాష్, గ్రామ సర్వేయర్లు కార్తీక్, లిఖిత్, రంగరాజు, మంజునాథ్, జీవన్, కవిత, గుప్తా కాలేజ్ ప్రిన్సిపల్ రఘురాం,అటెండర్లు రాజు, గోవిందప్ప తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

### - పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ...



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు జిల్లాలోని పలు గ్రామాలు/కాలనీలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో హెచ్చరించారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరు కలిసి పని చేద్దాం : ఎస్ఎఫ్ఐ, ఐద్వా




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరం ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల కరస్పాండెంట్ నిర్మల, రాష్ట్ర కోశాధికారి సావిత్రి, మహా బోధి కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశం ఇన్ని సంవత్సరాలుగా (ఇంత కాలంగా) మనుగడ సాగించడానికి కారణం మన నాయకులు ఎంతో దూర దృష్టితో రచించిన భారత రాజ్యాంగమే కారణమనీ , ఈ విషయాన్ని రాజ్యాంగానికి హృదయమైన పీఠిక వివరిస్తుందని తెలిపారు. భారతదేశ నవ సమాజం నిర్మాణం కోసం అనేకమంది ఆలోచించి నూతన భారతదేశాన్ని నిర్మాణం చేయాలని అందులో ప్రభుత్వం అధికారులు విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ కళాశాల సిబ్బంది ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓతురు పరమేష్, సిద్దు ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత ఉపాధ్యక్షుడు గిరి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గణేష్,సోము, సాయి, అజయ్,లోకేష్ ఐద్వ జిల్లా నాయకురాలు చంద్రిక అశ్విని, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : విదేశీ దాతల సహకారంతో ఎస్టిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేసినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ కందుకూరు శివ తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాల లో మండల పరిధిలో పెదపల్లి ఉన్నత పాఠశాలలో వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు రావడానికి ఈ మోడల్ పేపర్లు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మోడల్ పేపర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణతను కావాలని ఆశయంతో ప్రతి ఏటా దాతల సహకారంతో వీటిని పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకుడు బాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దాతల సహకారాన్ని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజక సమాఖ్య సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం లో రజక వృత్తిదారుల సమాఖ్య ఈ సమావేశానికి సి. వి. హరికృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ.... తరతరా లుగా ఎంతో వృత్తి నైపుణ్యంతో సమాజాన్ని శుభ్రంగా ఉంచేందుకు రజక వృత్తిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని సేవలంబి స్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రజకులను చిన్న చూపు చూస్తూ రజకుల సమస్యలను పరిష్కరించడం లో ఘోరంగా విఫలమ య్యారన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 6నెలలు గడిచినా సక్రమం గా సకాలంలో నిధులు విడుదల చేయడం లేదని దుయ్యబట్టారు. కనీస సౌకర్యాలను కల్పించడంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా ఆరు నెలలు గడిచినప్పటికీ ఏం మాత్రం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాల కు రజకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ జాబితా లో చేర్చాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నప్పటికీ స్పందించడం లేదన్నారు. రజకులు తమ వృత్తి లో ఆరోగ్య సమస్యలతో గురి అవుతున్నారు అన్నారు. రజక వృత్తిదారులకు కనీస సౌకర్యలు లేక దొబ్బె ఘాట్ లు కబ్జాలకు గురి అవుతున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న ధోబి ఘాట్లు మరమ్మతలకు నోచుకోకుండా శితిలావస్థలో కొనసాగిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రజక కార్పొరేషన్ల ద్వారా రజక కుటుంబాలకు రూ.10 లక్షల తగ్గకుండా సొంత పూచి కత్తితో సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడిన విద్యా,ఉద్యోగ,ఉపాధి, ఈ రంగాల్లో ప్రాధాన్యత కల్పిం చాలన్నారు. రజకులపై కొనసాగుతున్న దాడులను త క్షణమే అరికట్టి రక్షణ కల్పించాలని తదితర డిమాండ్లపై ప్రభుత్వాలపై పోరాడి సాధించుకునేందుకు రజక సమాఖ్య సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయడం ద్వారా సమస్యల పరిష్కారానికి కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ఉపా ధ్యక్షులు సి నాగప్ప, జిల్లా జాయింట్ సెక్రెటరీ సి ఆదినారాయణ, గౌర వ అధ్యక్షులు ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు యు సి నాగరాజు, నగర అధ్యక్షులు టిసి భూషణ, నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలి

### - ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్



హిందూపురం మేజర్ న్యూస్: అనంతపురం నగరంలో విద్యార్థి మృతికి కారణమైన నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం లోని సోమల దొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టి.చరణ్ అనే విద్యార్థి కళాశాల లో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టారని విద్యార్థి మనస్థాపానికి గురై మూడవ అంతస్తు నుంచి దూకి మరణించడం జరిగింది అన్నారు. విద్యార్థి మరణానికి కారకులైన నారాయణ విద్యా సంస్థల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నది దాన్ని అదుపు చేయడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.ఇంత జరుగుతున్న విద్యాశాఖ మంత్రి పట్టించుకోక పోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు ఫుల్ సౌకర్యాలు నిల్, ఫీజులు వసూలు చేసే దాని మీద శ్రద్ధ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో లేదన్నారు. ఇప్పటివరకు ఈ సంఘటనపై విద్యాశాఖ కమిషనర్ ఎందుకు మౌనం పాటిస్తున్నారో అన్నారు. ఇప్పటికైనా నారాయణ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షంలో జిల్లా ,రాష్ట్రవ్యాప్తం గా ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్ , చంద్రశేఖర్, మంజునాథ్ ,మూర్తి ,నగేష్, బాలాజీ, పాల్గొన్నారు.

## విద్యార్థులను బలిగొంటున్న నారాయణ కళాశాలపై కేసు నమోదు చేయాలి

### - అటువైపు కన్నెత్తి చూడని ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి - ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ , ఎన్ఎస్‌యూఐ డిమాండ్




రాయదుర్గం, మేజర్ న్యూస్ : విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ ఐ, ఎన్ఎస్ యూఐ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నారాయణ కళాశాలలో ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్స రం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి కళాశాల భవనం పై నుండి కిందకు దూకి మృతి చెందినా, కనీసం విచారణకు కూడా అటువైపు కన్నెత్తి చూడని ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ ను సస్పెండ్ చేయా లని, కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక వినాయకసర్కిల్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు (అంజి), ఎస్ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ, ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకులు అనిల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలను రక్షించడంలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం విద్యార్థి మరణించినా ఆర్ఐఓ అటువైపు కన్నెత్తి చూడకపోవడం సిగ్గుచేటన్నారు. ఆర్ఐఓకు మానవత్వం మరచి నారాయణ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. విద్యార్థుల ప్రాణాలకన్నా మంత్రి నారాయణ సంస్థలను కాపాడడం కోసమే ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ ఉద్యోగం చేస్తున్నాదా? అని ప్రశ్నించారు. జవాబుదారి లేని అధికారుల వల్ల ప్రజలకు ఉపయోగం చేదని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యార్థి తల్లిదండ్రుల స్థానంలో ఉండి ఆర్ఓ ఆలోచించాలని సూచించారు. గాలి వెలుతురు కూడా పూర్తి స్థాయిలో రాని భవనాల్లో వేలకు వేల విద్యార్థులను కుక్కి విద్యాబోధన చేస్తున్నా పట్టిచుకోకపోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. వెంటనే నారాయణ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, తరుణ్, మున్నా, భాను, అభి, విష్ణు, పవన్ రాజు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు వలి, అనిల్, గణేష్ , ఇర్ఫాన్, వంశీ, దేవరాజ్, ఎన్ఎస్ యుఐ నాయకులు దిలీప్, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

# బ్రహ్మసముద్రంలో టిడిపి నాయకుల సమావేశం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, జెడ్పీటీసీ ప్రభావతి, మాజీ మండల కన్వీనర్ మరియు మాజీ జెడ్పీటీసీ కే వెంకటేశులు, ఏపీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలస్వామి, టీడీపీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కురు గౌడ, మాజీ మండల కన్వీనర్ రాజశేఖర్, క్లస్టర్ ఇంఛార్జి -1 అంకె ఓబులేసు, క్లస్టర్ ఇంఛార్జి -2 నాగరాజు, మాజీ ఎంపీపీ మంజుల వన్నూరుస్వామి, సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున, టీడీపీ నాయకులు కరణం మల్లికార్జున బాబు, శెట్టూరు ఆర్జీ శివ శంకర మీడియా సమావేశం శనివారం నిర్వహించారు.

### నేను ముందే వైసీపీకి రాజీనామా చేశా - జెడ్పీటీసీ ప్రభావతి :

ఎన్డీఏ కూటమితోనే అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ ప్రభావతి అన్నారు. బ్రహ్మసముద్రం మండలం కేంద్రంలో ఆమె మాట్లాడారు.. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వైసీపీ తనను సస్పెండ్ చేయకముందే ఆ పార్టీకి రాజీనామా చేశానని అన్నారు. కళ్యాణదుర్గం వైసీపీ ఇన్చార్జి రంగయ్య, మాజీ మంత్రి ఉషశ్రీ మధ్య విభేదాలతో అభివృద్ధికి కృషి చేయలేదని తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని మరియు మున్సిపాలిటీ నీ ఎన్నో విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.

### కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి సురేంద్ర బాబుతోనే సాధ్యం - టీడీపీ మండల కన్వీనర్ శ్రీరాములు :

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, ఏపీ విద్యాశాఖ, ఐటీ ఎలక్ట్రానిక్స్ ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ గారు రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో కూడిన అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉండే 5 మండలాల్లో తారు రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి కళ్యాణదుర్గం నియోజకవర్గం 114 చెరువులకు కాలువలు ద్వారా నీటిని తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారని అన్నారు. అమిలినేని సురేంద్ర బాబుతోనే కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ప్రజలను ఎన్నో



విధాలుగా ఇబ్బందులకు గురిచేసారని మండిపడ్డారు. జెడ్పీటీసీ ప్రభావతమ్మ గారు బ్రహ్మసముద్రం మండలం మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి నీ చూసి ప్రభావతి టీడీపీ పార్టీ లోకి చేరారని చెప్పారు. జెడ్పీటీసీ గారిపై వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చెయ్యడం సరికాదన్నారు. ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కళ్యాణదుర్గం ప్రీమియర్ లీగ్, వివిధ కార్యక్రమాలు చేపట్టి, యువతి యువకులు నిరుద్యోగులు కొరకు ఉచిత డీఎస్సీ కోచింగ్ కానీ, జాబ్ మేళా ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని చెప్పారు.

### కళ్యాణదుర్గం మున్సిపాలిటీ లో అండర్గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే కృషి - ఏపీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలస్వామి :

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గారు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు చదువుకున్న యువతి యువకులు కొరకు ప్రత్యేకంగా డీఎస్సీ కోచింగ్ సెంటర్, డీఎస్సీ మెటీరియల్, జాబ్ మేళా, క్రికెట్ ప్రీమియర్ లీగ్, వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. జెడ్పీటీసీ గారు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ పార్టీ లో చేరారు. ఆమె రాజీనామా ను వైసిపి ఆమోదించకుండ, నిన్న వైసిపి పార్టీ జెడ్పీటీసీ ప్రభావతి ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా ప్రజాప్రతినిధి పై వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చెయ్యడం సరికాదన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలో బ్రహ్మసముద్రం మండలం అభివృద్ధికి సహకరించకుండా వైసిపి ఇంఛార్జి రంగయ్య, మంత్రి ఉష శ్రీ చరణ్ ఇబ్బందులు పెట్టారన్నారు. నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని ఎంఎల్ఏ సురేంద్ర బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి నీ చూసి పార్టీలో జెడ్పీటీసీ ప్రభావతి గారు చేరారు. కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి

## సమావేశానికి రాని అధికారులపై చర్యలు అధికారుల తీరు మార్చుకోండి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, సమావేశానికి వచ్చిన అధికారులు సమావేశం అయ్యేంతవరకు ఎవరు ఉండటం లేదని వారిపైన అలాగే సమావేశానికి రాని అధికారులపై నచర్యలు తీసుకుంటామని ఎంపీపీ పెద్దన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం వివిధ సమస్యలపై సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీపెద్దన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బెలుగుప్ప మండల వ్యాప్తంగా నాలుగు వర్కులకు కోటి రూపాయల నిధులతో రోడ్లకు ప్యాచ్ పనులుత్వరలోనే పూర్తవుతాయన్నారు. అలాగే మండల వ్యాప్తంగా డబుల్ లైన్ తారు రోడ్ల రామసాగరం కూడేరు వరకు రూ.22కోట్లు, రామసాగరం బిముస్టురు వరకు రూ.6.7కోట్లు, గుండ్లపల్లిబి గోళ్ల వరకు రూ.42కోట్లు, రామసాగరం బికళ్యాణ దుర్గంకు రూ.60కోట్లు తగ్గుపర్తిబికౌకుంట్ల కు రూ.8కోట్లు రోడ్లకు ప్రతిపాదనలు మంజూరుకు పంపించడం జరిగిందని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగాపంచాయతీరాజ్ కింద 56 సీసీ రోడ్ల పనులకు 52 సీసీ రోడ్లు పూర్తయ్యాయని మిగిలిన నాలుగు సిసి రోడ్లు తొందరలోనే పూర్తి చేస్తామన్నారు దాదాపు రూ.2.62కోట్ల నిధులు ఖర్చు చేయడం జరిగిందని ఏఈ తెలిపారు, ఆర్డబ్ల్యూఎస్ కింద ఆర్థిక మంత్రి కేశవ్ 20లక్షలు నీటి సమస్య కోసం మంజూరు చేయడం జరిగిందని, ఎండాకాలం వస్తున్న తరుణంలో మండలంలో నీటి సమస్య ఉన్న గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది, అలాగే ఎనిమిది గ్రామాలు ఆవులన్న, ఎర్రగుడి, దుద్దేకుంట, రామసాగరం, గుండ్లపల్లి, శీర్పి, నరసాపురం, యలగల వంక తండా, గ్రామాలకు నూతన పంచాయితీ కార్యాలకు టెక్నికల్ శాంక్షన్ మంజూరైనట్లు యు ఒ ఆర్ డి తెలిపారు, టిడిపి నాయకులు మాట్లాడుతూ బెలుగుప్ప తాండ ను గ్రామ పంచాయతీగా చేయాలని మండల సమావేశంలో తీర్మానం చేసి ఈ నెల 28వ తేదీ లోపల పంపించాలన్నారు. అలాగే బెలుగుప్ప



గ్రామము లో 50 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉందని దాన్ని గుర్తించి తహసిల్దార్ స్వాధీనం చేసుకోవాలని త్వరలోనే బెలుగుప్పకు డిగ్రీ కాళాశాల మంజూరవుతుందని ఆ స్థానంలో డిగ్రీ కళాశాల నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆవులన్న గ్రామంలో కరెంటు సప్లై సరిగా ఉండటం లేదని వెంకటాద్రి పల్లి, సీర్పి గ్రామాలకు ఎల్ సి తీసుకుంటే కరెంటు ఉండటం లేదని కావున ఆవులన్న గ్రామానికి ఈ కరెంట్ సమస్య లేకుండా చేయాలన్నారు, అలాగే సొసైటీ భవనం శిథిలావస్థ చేరుకుందని దాన్ని మరమ్మతులు చేయించాలన్నారు. ఈఓఆర్డి మాట్లాడుతూ మండలం అభివృద్ధి కావాలంటే పంచాయతీలోని అధికారులు సక్రమంగా పనిచేయాలని అలా పనిచేస్తే మండలాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, పంచాయతీలలో నిధులు ఖర్చు చేస్తే మరల నిధులు వస్తాయని, గ్రామాలలో ఇంకా అభివృద్ధి పనులు ఏమైనా ఉన్నా గ్రామ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శి తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న వైస్ ఎంపీపీ పుష్పావతి, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ,ఈఆర్డ్ నాగేశ్వరరావు, ఏఓ పృథ్వి సాగర్, డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఆర్డబ్ల్యూ జె ఈ హర్షవర్ధన్ రెడ్డి, పిఆర్ జె ఈ పరుశురాం, హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్, పంచాయతీ సెక్రెటరీలు ప్రజాప్రతినిధుల టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, తగ్గుపర్తి రాధాకృష్ణ, సునీల్, రామ్మోహన్, లక్ష్మీనారాయణ మరియు ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ ఓటర్ల అవగాహన దినోత్సవం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్ జాతీయ ఓటర్ల అవగాహన దినోత్సవంలో భాగంగా యువ ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. 2025 ఓటర్ల దినోత్సవంలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద యువ ఓటర్ల ఓటు యొక్క ప్రాముఖ్యతపై ఓటు యొక్క హక్కు పై ప్రతి యువ ఓటర్లు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహశీల్దారు ఓటర్లకు అవగాహన కలిగించారు. అలాగే ఆయా పోలింగ్ కేంద్రానికి సంబంధించి ఓటర్లకు ఓటర్ కార్డ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్, విలేజ్ రెవెన్యూ అధికారి రమేష్ శర్మ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు వీరనారాయణ, పిడి అక్కులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించిన పశుసంవర్ధక శాఖ



**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోనే కమ్మూరు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని శనివరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలను జనవరి 20వ తేదీ నుండి 31 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించబడతాయని ఆయన తెలియజేశారు. శనివరం కమ్మూరు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అందులో 35 పశువుల సాదరన చికిత్సలు వైద్యం చేయగా, 45 దూడలకు నట్టల నివారణ మందులు, 60పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు చూడి పరీక్ష నిర్ధారణ 7, కృత్రిమ గర్భధారణ 2, మొత్తం 45మంది రైతులు లబ్ది పొందినట్లు వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, పశు వైద్య సిబ్బంది, ఎల్ ఎస్ ఎ భాగ్యలక్ష్మి, ఏహెచ్ఏ లు భవాని, యశోద, దామోదర్, రామంజి, రఘువర్ధన్ వైద్య సిబ్బంది, పాల్గొనగా స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలు... పశువులకు, గొర్రె పిల్లలకు నట్టల మందు పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగలవంక తండా మరియు హనిమిరెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం పశు వైద్య సిబ్బంది పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. రెండు గ్రామాల్లో కలిపి సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-70, చికిత్స చేసిన గొడ్డు మోతు పశువుల సంఖ్య-18, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-06, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-16, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద పశువుల సంఖ్య-210, దూడల సంఖ్య-35, గొర్రెలు మరియు మేకల సంఖ్య-1705, వ్యాధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-470, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-107. ఈ కార్యక్రమంలో హనిమిరెడ్డిపల్లి నూతనంగా ఎన్నికైన ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు తిప్పన్న, సభ్యుడు ఎర్రి స్వామి, పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, తగ్గుపర్తి ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, బంధుక రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ రైతులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ బిఎల్ఓ అవార్డు అందజేత

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ లో జరిగిన "జాతీయ ఓటర్ల దినోత్సవ" కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల అధికారి నుండి జిల్లా కలెక్టర్ తో పాటు ఉత్తమ బిఎల్వో అవార్డు అందుకున్న కనేకల్ 2వ సచివాలయం గ్రామ రెవెన్యూ అధికారి అంజలి, గ్రేడ్ -2 గ్రామ రెవెన్యూ అధికారి వీరికి పలువురు అధికారులు అభినందించారు.

## ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరిన వడ్డే కాశీనాథ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం దోనిముక్కల రోడ్డులో నివాసముండే ప్రముఖ వ్యక్తి వడ్డే కాశీనాథ్ పట్టణ, మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కోసం నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్న దానిని ఆకర్షితులైపార్టీలోకి చేరుతున్నాను అని వడ్డే కాశీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచలపాడు వెంకటేష్, కథల మహేష్, చిప్పిగిరి ప్రతాప్, దోనిముక్కల సర్పంచ్ శ్రీరాములు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా కణేకల్లు లోని కణేకల్లు క్రాస్ వద్ద రోడ్డు భద్రతకు సంబందించి రాయదుర్గం ఎంవిఐ మరియు కణేకల్లు పోలీసులు కలిసి వాహనాలను శనివారం తనిఖీ చేశారు. అదే విధంగా వాహన చోదకులు సీట్ బెల్టు మరియు మోటార్ సైకిల్ లకు సంబంధించి హెల్మెట్లు తప్పనిసరిగా ధరించవలనని ఎట్టి పరిస్థితులలో వాహనము నడుపునపుడు మద్యము మరియు ఇతర మత్తు పదార్థాలు సేవించడం అత్యంత ప్రమాదకరమని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నిస్సార్ కుటుంబానికీ రూ .5 వేలు ఆర్థిక సాయం అందజేసిన వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కేంద్రంలో నివాసముంటున్న జిల్లా కమిటీలో సీనియర్ నాయకుడుగా పని చేస్తూ గత కొద్దిరోజుల నుండి అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి రూ. 5వేల రూపాయలను దహన సంస్కారాల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తో పాటు ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కేబి మధు ,ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

## యువకులు ప్రాణాలు త్యజించి... మహిళను రక్షించడం అభినందనీయం

### ప్రమాదం నుంచి మహిళను కాపాడిన ఇద్దరు యువకులకు సన్మానం

### ఉరవకొండ అర్బన్, రూరల్ సిఐలు చిన్న గౌస్, మహానంది

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయంపల్లి గ్రామ శివారు ఉధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర ఎగువ కాలువలో ప్రమాదవశాత్తు పడిన మహిళను బెలుగుప్ప కు చెందిన లింగప్ప, స్థానిక యువకుడు ఎర్రి స్వామి తమ ప్రాణాలను త్యజించి బాధితురాలును రక్షించడం అభినందనీయమని ఉరవకొండ అర్బన్, రూరల్ సిఐలు మహానంది, చిన్న గౌస్, ఎస్సై జనార్ధన్ నాయుడు కొనియాడారు. మహిళను రక్షించిన లింగప్ప, ఎర్రి స్వామి ఇద్దరి యువకులకు స్థానిక సర్కిల్ కార్యాలయంలో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీఐలు చిన్న గౌస్, మహానంది మాట్లాడుతూ రాయంపల్లి శివారు హెచ్ ఎల్ సి కాలువలో పడి ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిలో కొట్టుకుపోతున్న ఓ మహిళను ఇద్దరు యువకులు ప్రాణాలకు తెగించి కాపాడారని, ఈ ఘటన గత బుధవారం చోటు చేసుకున్నట్లు చెప్పారు. వివరాల్లోకి వెళితే రాయంపల్లి గ్రామానికి చెందిన సునీతమ్మ తన పిల్లలతో కలిసి హెచ్ ఎల్ సి కాలువ వద్ద దుస్తులు ఉతికేందుకు వెళ్ళింది. పని పూర్తి చేసుకుని అనంతరం గట్టున నిలిచి కాళ్లు, చేతులు శుభ్రం చేసుకుంటున్న క్రమంలో ఆమె ఉన్నఫలంగా కళ్ళు తిరిగి కాలువలో పడిపోయింది. గమనించిన కుమార్తె వర్ష రోధిస్తూ కాపాడాలని కేకలు పెట్టింది. ఆ సమయంలో బెలుగుప్ప గ్రామానికి చెందిన లింగప్ప ద్విచక్ర వాహనంలో ఉరవకొండకు వెళుతూ చిన్నారి అరుపులు విని ఆగిపోయారు. చిన్నారి తల్లి



నీటిలో కొట్టుకుపోతున్న దృశ్యాన్ని గమనించి, నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న తన ప్రాణాలను పణంగా పెట్టి వెంటనే కాలువలోకి దూకి మహిళలు రక్షించారు. మరో స్థానిక యువకుడు ఎర్రి స్వామి సహకారంతో ఆమెను సురక్షితంగా గట్టుకు చేర్చారు. ప్రమాద ఘటన తెలుసుకున్న బంధువులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని బాధితురాలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాధితురాలకు వైద్యం అందించిన వైద్యులు ఎలాంటి ప్రాణాపాయం లేదని నిర్ధారించడంతో బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. మహిళను కాపాడిన ఇద్దరు యువకులను బంధువులతో పాటు స్థానికులు అభినందించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనలో ఎర్రి స్వామి తన మొబైల్ ఫోన్ కాలువలో చేజార్చు కున్నాడు. పోలీసులు సెల్ ఫోను తమ సొంత ఖర్చులతో కొని ఆయనకు అందజేశారు. మహిళను కాపాడిన ఇద్దరు యువకులను ఉరవకొండ రూరల్, అర్బన్ సిఐ లు చిన్న గౌస్, మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు పూల మాలలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్లను నిష్పక్షపాతంగా పరిశీలించండి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో శనివారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను సందర్శించి హాస్పటల్ సూపర్డెంట్ ఇన్చార్జి జయవర్ధన్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జునను, సదరం సర్టిఫికెట్ల లబ్ధిదారులను కలిసి మాట్లాడడం జరిగినది. కంటికి సంబంధించి సదరం సర్టిఫికెట్లను ప్రభుత్వ డాక్టర్ల టీం వెరిఫికేషన్ చేస్తున్న లబ్ధిదారులు ఏపీ ప్రాంతాల నుండి వచ్చినారు, డాక్టర్లు మంచిగా పరిశీలన చేస్తున్నారా లేదా అనే విషయాల మీద వారితో కలిసి మాట్లాడడం జరిగినది. గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల నుండి ప్రతిరోజు 200మందికి సదరం సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతున్నదని, ఈ విధంగా ఐదు రోజుల క్యాంపులో వెయ్యి మందిని పరిశీలించడం జరుగుతుందని తెలుపుతున్నారు. సదరం సర్టిఫికెట్లను పరిశీలన చేస్తున్న డాక్టర్లు ప్రతి లబ్ధిదారుని నిజాయితీగా నిష్పక్షపాతంగా పరిశీలించాలని ప్రభుత్వ ఒత్తిడికి తలోగ్గి అర్హులైన వారిని అనర్హులుగా చూపితే పింఛన్ మీద ఆధారపడి జీవిస్తున్న వికలాంగులు, కంటిచూపు కోల్పోయిన వారు, వృద్ధులు రోడ్డు పాలు అయ్యే అవకాశం ఉన్నది. డాక్టర్లు నిజాయితీగా వ్యవహరించాలని తెలుపుతున్నామన్నారు. సదరం సర్టిఫికెట్ పరిశీలనకు వచ్చిన లబ్ధిదారులను కొంతమంది దళారీలు భయభ్రాంతులకు గురి చేస్తూ మీ సదరం సర్టిఫికెట్లు డాక్టర్ల పరిశీలనలో పర్సెంటేజ్ తీసేసి రద్దు చేస్తారని అందువలన మీకు పింఛన్ రాదని భయపెట్టడం జరుగుతున్నది. పది నుండి



15 వేల రూపాయలు ఇస్తే మీ సదరం సర్టిఫికెట్లు రద్దు కాకుండా డాక్టర్లతో మాట్లాడుతామని ప్రచారం చేస్తున్నారు. హాస్పిటల్స్ సిబ్బంది వీరిని గుర్తించి వీరి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయించే విధంగా హాస్పిటల్ సూపర్డెంట్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం పింఛన్లు తగ్గించే నిర్ణయానికి డాక్టర్లు అనుకూలంగా వ్యవహరించి అర్హులైన సదరం సర్టిఫికెట్లును అనర్హులుగా చూపించి పింఛన్లను రద్దు చేస్తే ప్రభుత్వం మీద తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చే అవకాశం ఉన్నదని తెలుపుతున్నాము. దీని మీద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు సత్తార్, రామాంజనేయులు, ఐఎఫ్టియు నాయకులు విశ్వనాథ్, గోపి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువత, ఓటు హక్కు లేనివారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించాలి - తహసిల్దార్ షర్మిల

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నేటి యువత, ఓటు హక్కు లేనివారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించాలని తహసిల్దార్ షర్మిల పేర్కొన్నారు. శనివారం జనవరి 25వ తేదీన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నందు సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు, ప్రతిజ్ఞ ముఖ్యాంశం భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో షర్మిల, ఆర్ఐ రమాదేవి, విఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పోరాట యోధుడు ఎన్ఎస్ బేడీ..



**రొళ్ల మేజర్ న్యూస్:** యంగ్ ఇండియా ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు పేద ప్రజల స్ఫూర్తి ప్రదాత సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించిన పోరాటయోధుడు కామ్రేడ్ నరేంద్ర సింగ్ బేడి అస్తమించడం పేద వ్యవసాయ కూలీలకు తీరని లోటు 1972 లోనే ఉమ్మడి అనంతపురం జిల్లాలో సామాజిక మార్పు కోసం రంగ ప్రవేశం చేసి వ్యవసాయ కూలీలు రైతులు కార్మికులు వారి హక్కుల కోసం చైతన్యవంతులై ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నించాలని పరితపించేవారు ప్రశ్నించడంతోనే హక్కులను సాధించుకోగలరు ఫలితంగానే సమాజ మార్పు వస్తుందని ప్రగాఢ విశ్వాసం కలిగిన మనిషి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం చిత్తూరు కడప కర్నూలు మహబూబ్నగర్ నల్గొండ జిల్లాలో తన కార్యకలాపాలు విస్తృత పరిచి ముఖ్యంగా తన దగ్గర పనిచేస్తున్న సహచర సోషల్ వర్కర్లను స్వచ్ఛంద సంస్థల లీడర్లుగా తయారుచేసి పెద్ద ఎత్తున ప్రోత్సహించిన గొప్ప ఉదార స్వభావి ఎన్ ఎస్ బేడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీల యూనియన్ స్థాపించి ఎన్జీవోలను అనుబంధంగా ఉద్యమ స్ఫూర్తిని నింపారు మరి ఉపాధి హామీ చట్ట సాధన కోసం న్యూఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన ఘనత ఎన్ ఎస్ బేడిది ఈ పోరాట యోధుడికి జోహార్ జోహార్.



## ఓటు జాతీయ ఓటర్ల దినోత్సవం

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ హసీనాసుల్తానా ఆర్ఐ సిదేశ్వర ఎంఈఓ 2 శేషాచలం ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వైయస్సార్ సర్కిల్ ఆవరణ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు.అలాగే రాజ్యాంగ బద్ధంగా వచ్చినటువంటి ఓటును అమ్ముకోమని నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి మా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## గ్రామాభివృద్ధిలో మీ మేధన్నును ఉపయోగించండి

### - మీ బాగోగులు మేము చూసుకుంటాం

### - సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఎమ్మెల్యే కాలవ భరోసా



రాయదుర్గం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి మీ మేధస్సును ఉపయోగించి సమాజ అభివృదికి పాటు పడితే, మీ బాగోగులు ప్రభుత్వం తరపున మేము చూసుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు భరోసా ఇచ్చారు. స్థానిక డ్వామా కార్యాలయంలో పంచాయితీ రాజ్ డీఈ సుధాకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ డైరీ ని పంచాయితీ రాజ్ ఎస్ఈ మహమ్మద్ జహీర్ అస్లాం భాషా తో కలిసి ఆయన శనివారం ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ను పీఆర్, ఆర్డబ్ల్యుఎస్, హౌసింగ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖల్లోకి తీసుకుని మెంటలైజేషన్ చేయాలని, ప్రమోషన్ చానల్ కల్పించాలని వారు ప్రభుత్వ విప్ కాలవ ను మరియు పంచాయితీ రాజ్ ఎస్ ఈ ని కోరుతూ వినతి పత్రం ఇవ్వగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన అవకాశాల కల్పనకు ప్రభుత్వంతో మాట్లాడి మీకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతతో సతమత మవుతూనే సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీ పడడం లేదన్నారు. పరిమిత బడ్జెట్ తోనే ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని అత్యున్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రతి పనిని ఒకే విధంగా చూడలేమని, ఎక్కడ అవసరమో అక్కడ పనులు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని మీరు మాత్రం అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈలు సుధాకర్, జగదీష్, ధనుంజయ, గుమ్మగట్ట ఇంచార్జి రామశేఖర్ ఆర్ డబ్ల్యుఎన్ డీఈ పి.శ్రీనివాసులు, జేఈలు ప్రణీత, హరిక్రిష్ణనాయక్, టీడీపీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఏఎస్ఈ జిల్లా యూనియన్ అధ్యక్షులు మైలారప్ప గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల భాజపా కన్వీనర్ వేమనారాయణ ఆధ్వర్యంలో శనివారం సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు అండగా న్యాయ పరమైన చట్టాలు అందుబాటులోకి తెస్తూ రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పి టి ఆంజనేయులు, సీనియర్ నాయకులు కేసి వెంకటనారాయణ, రఘునాథ్ రెడ్డి, శంకర, రామాంజనేయులు, కార్యకర్తలు తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అర్హులైన రైతులకు ఫిబ్రవరిలో డ్రిప్ పరికరాల పంపిణీ..

### - ఏపీఎంఐపీ అధికారులతో కాలవ సమీక్ష



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అర్హులైన రైతులకు డ్రిప్ పరికరాలు పంపిణీ చేయాలని ఏపీఎంఐపీ అధికారులను ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. ధరఖాస్తు దారులు తమవంతు డబ్బు చెల్లించినా పరికరాలు మాత్రం అందలేదన్నారు. దరఖాస్తు చేసిన వారికి వెంటనే పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదేశించగా... ఫిబ్రవరి మొదటి వారంలో తొలివిడత పంపిణీ ఆరంభిస్తామని ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి వివరించారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 5052 మంది రైతులు 6543 హెక్టార్లలో సబ్సిడీ పరికరాల కోసం దరఖాస్తు చేయగా అందులో 2740 మందికి సంబంధించిన 3214 హెక్టార్లలో క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి అయిందని తెలియజేశారు. వారిలో 883 మంది రైతులు 983 హెక్టార్లలో పరికరాలకు లబ్దిదారుల వాటా మొత్తం చెల్లించారన్నారు. ఇప్పటి వరకు 824 మందికి చెందిన 924.36 హెక్టార్లకు పాలనా ఆమోదం లభించినట్లు వెల్లడించారు. వీరిలో తొలిదశ కింద కనీసం 500 మందికి ఫిబ్రవరి మొదటి వారంలో పంపిణీ చేస్తామని తెలిపారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పంపిణీకి ఏర్పాటు చేయాలని కాలవ ఆదేశించారు. సమీక్ష లో ఏపీఎంఐపీ ఏడి ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయంపై

# కల్లు, గీత కులవృత్తుల వారు హర్షం

- అర్బన్ టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం
- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో గౌడ కులస్థులు పెద్ద ఎత్తున సంబరాలు
- వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందన్న గౌడ కులస్థులు
- చంద్రబాబు ప్రభుత్వం ఎప్పటికీ బీసీల పక్షపాతిగా ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కల్లు గీత కులవృత్తులకు మద్యం దుకాణాలు కేటాయింపుపై గౌడ, ఈడిగ కులస్థులు అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకుడు గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి తరలవిచ్చిన ఈడిగ, గౌడ కులస్థులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌడ, ఈడిగ కులస్థులు మాట్లాడుతూ ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబు కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో వాటాలు ఉంటాయని హామీ ఇచ్చారని ఆయన ముఖ్యమంత్రి కాగానే ఈ హామీని నిలబెట్టుకున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని కల్లు, గీత కులవృత్తులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులివ్వడం తమకు ఎంతో మేలు చేస్తుందన్నారు. మొదటి నుంచి కల్లు గీత కార్మికుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. అయితే మద్యం షాపుల కేటాయింపుల్లో కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని.. వాటిని ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కల్లుగీత కుటుంబాల్లో ఆనందాన్ని నింపిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇది బీసీల ప్రభుత్వమని మరోసారి స్పష్టమైందన్నారు. కులవృత్తినే నమ్ముకొని ఇబ్బందులు పడుతున్న కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించడం చారిత్రక నిర్ణయమన్నారు. వైసీపీ ప్రభుత్వం కల్లుగీత కార్మికులను రోడ్డున పడేసిందని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం వారికి మద్యం షాపులు కేటాయించి ఆదుకుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, శ్రీనివాసులు గౌడ్, నాగభూషణం గౌడ్, శంకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టీడీపి నాయకుడు రాయల్ మధు, పార్లమెంటు మీడియా కో ఆర్డినేటర్ కూచి హరి, బెస్త సాధికారిక రాష్ట్ర సభ్యుడు చేపల హరి తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు

### - ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



మడకశిర, మేజర్ న్యూస్ : మన దేశం ప్రజాస్వామ్య దేశం కావున నాయకులు ప్రజలచేత ప్రజల కొరకు ప్రజలు ఎన్నుకునే హక్కు ప్రతి భారతీయ పౌరులకు ఉంటుందని ఆర్ ఓ గౌరీశంకర్, తహసీల్దార్ కరుణాకర్ తెలిపారు.:స్థానిక పట్టణంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్బంగా జూనియర్ కళాశాల విద్యార్థులు కలిసి ఓటు హక్కు పై వారు అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం వైస్సార్ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పడి , ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో ఓటుహక్కు మరియు వినియోగం పై అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఓ గౌరీ శంఖర్, తహసిల్దార్, కరుణాకర్ మునిసిపల్ కమిషనర్ రంగస్వామి, డీటీలు లక్ష్మి నరసింహం, కార్యాలయం సిబ్బంది, అదేవిధంగా బిఎల్వోలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతలపై ఏఎస్పి అవగాహన

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు శనివారం ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక బ్యానర్ను ఏర్పాటు చేసుకొని వాహనదారులు రోడ్డు నియమాలను తప్పకుండా పాటిస్తూ తప్పకుండా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తదితర సూచనలు అందించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - వడ్డెర సంఘం నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్ : తొలి స్వాతంత్ర సమర యోధుడు వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణకు వడ్డెర కులస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వడ్డెర సంఘం నాయకులు తెలిపారు. . మండల పరిధిలోని ఏ ఆర్ రోప్పం గ్రామంలో ఆదివారం వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభిస్తున్నామన్నారు. కావున వడ్డెర కులస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వడ్డెర సంఘం నాయకులు మున్సిపల్ కాంట్రాక్టర్ ఏపీ బాబన్న, రామచంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వడ్డే రఘురాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగరాజు కులస్థులకు పిలుపునిచ్చారు .

## ప్రయాణికుడికి గాయాలు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు బస్సు ముందుకు కదలడంతో కడపకు చెందిన నాగ సుబ్బారెడ్డి అనే ప్రయాణికుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతని కాలు పూర్తిగా నుజ్జు నుజ్జు అయిందని వైద్యులు తెలిపారు.

## పశువైద్య శిబిరం ప్రారంభం

### - పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ పెంచలయ్య, మాజీ సర్పంచ్ చంద్రప్ప

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండుమల గ్రామపంచాయతీ ఎగువ గొల్లహాట్టి గ్రామంలో శనివారం పశువైద్య శిబిరాన్ని పశువైద్య అధికారి పెంచలయ్య ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా గుండుమల చంద్రప్ప వైద్యధికారులకు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం పశు వైద్య అధికారులు పశువుల గర్భకోశ వ్యాధులకు చికిత్స అదేవిధంగా కృత్రిమ గర్భధారణ వంటి వాటికీ మందులను పశువుల యజమానులకు అందచేశారు. అదేవిధంగా పశువులకు వ్యాధులు ప్రభలకుండా తగు సలహాలు, సూచనలను పశు యజమానులకు పశు వైద్య అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ డైరెక్టర్ అమర్, మాజీ సర్పంచ్ చంద్రప్ప, పశు వైద్య సిబ్బంది, పశు యజమానులు తదితరులు పాల్గొన్నారు.




# తాడిమర్రిలో సంవిధాన్ గౌరవ్ అభియాన్

**తాడిమర్రి .మేజర్ న్యూస్ :** సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం భాగంగా బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ మండల కేంద్రంలోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవర రామ్మోహన్ మాట్లాడుతూ, “డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్ఫూర్తి భారత రాజ్యాంగం రూపకల్పనలో మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో కీలకమైన పాత్ర పోషించారు. ఆయన సత్యం, న్యాయం, సమానత్వం పట్ల చూపించిన కట్టుబాటు, భారత రాజ్యాంగంలో ప్రతిపాదించిన అవకాశ సమానత్వం వంటి సిద్ధాంతాలు ప్రతీ భారతీయుని జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఇది ఆయన అనితరసాధ్యమైన కృషి”, అలాగే ఆయన అవలంబించిన సిద్ధాంతాలు భారతదేశంలో సమాజంలో సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువల ప్రబల దృష్టిని నిర్దేశించాయి. ఆయన చేసే కృషి దేశానికి మహత్తరమైన మార్గదర్శకంగా నిలుస్తుంది” అన్నారు. అలాగే మరవపల్లి గ్రామంలో మండల బిజెపి నాయకులు చింతల వన్నూర్ రెడ్డి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి



పుల మల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ లో బిల్లే నారాయణస్వామి , శంకర్ రెడ్డి , ముడియం శేఖర్ రెడ్డి , అంకె శ్రీనివాసులు, సదాశివుడు,, నరసిం హులు, ఆరవేటి గంగాధర్, ఆత్మకూరు ఆదినారాయణ, పిన్న దర్రి నాగరాజు, పెద్దకొట్ల పార్థసారథి , మర్రిమకులపల్లి నారాయణస్వామి , కొండమీద రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దార్ బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లకు, వికలాంగ ఓటర్లకు సన్మానించడం జరి గింది. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ నాయక్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, తెదేపా నాయకుడు దొనకొండ ఆనంద్, ఆర్ఐ అశోక్ చక్రవర్తి, సీనియర్ సహాయకులు జాఫర్, వీఆర్వోలు అమీనుల్లా, జయరాం, విఆర్ఏ మల్లికార్జున రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, గంగాధర్ పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




నల్లచెరువు, మేజర్ న్యూస్ :ఓటు హక్కు అనేది మనకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అని తాసిల్దార్ రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబాయి పాఠశాల విద్యార్థులకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు నమోదు పై అవగాహన కల్పించారు. బస్టాండ్ కూడలిలో మానవ హారం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షించాలని, రాజ్యాంగ విలువలు కాపాడాలన్న. సరైన నాయకులను చట్టసభలకు పంపించడం ఒక్కటే సరైన మార్గం అన్నారు. సరైన నాయకత్వాన్ని ఎన్నుకొని, మన భవిష్యత్తును తీర్చిదిద్దుకునే. శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఎస్సై మక్బూల్ భాష. మండల సర్వే చందన, పాఠశాలల సిబ్బంది. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం



కదిరి,మేజర్ న్యూస్ : జాతీయ, రాష్ట్ర బిజెపి పార్టీ అధిష్టానం సూచన మేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం భాగంగా బిజెపి కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కదిరి పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి నివాసం వద్ద, నిజాం వలి కాలనీలో 122,121 పలు పోలింగ్ బూత్ లలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటో, రాజ్యాంగం పుస్తకానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి , ఎన్ డి ఏ కూటమి అధికారం చేపట్టిన అనంతరం బిఆర్ అంబేద్కర్ కి, రాజ్యాంగానికి ఇచ్చిన గౌరవం, విలువలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, సంవిధాన్ గౌరవ్ అభియాన్ 2025 కో కన్వీనర్ షేక్ సమీవుల్లా,మాజీ పట్టణ అధ్యక్షులు కొత్త రమేష్ బాబు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్, సాదిక్ భాషా,ఇడగొట్టు అశోక్ కుమార్, కృష్ణవేణి, పటాన్ రీహనా, ఖద్దర్ వెంకటరమణ, రమణ, హరీష్, గోవింద నాయక్, వెంకటరమణ ,సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల పురోగతిపై ఆర్డిఓ ప్రత్యేక సమావేశం

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం నందు గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ మండల పరిధి రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భాగంగా డిసెంబర్ మొదటి వారం నుండి జనవరి మొదటి వారం వరకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులు పురోగతిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సమస్యలకు గ్రామ రెవెన్యూ అధికారులకు సలహాలు సూచనలు అందించారు. తహసిల్దార్ డిప్యూటీ తహసిల్దార్ సమన్వయంతో ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు వివిధ సమస్యలను తప్పకుండా పరిష్కరించాలని అవసరమైతే తన సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. గ్రామ రెవెన్యూ అధికారులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఆయన సమాధానాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ క్రిష్టప్ప, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి నియమ నిబంధనలు పాటించాలి

**- రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి సంకారపు నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రహదారి నియమ నిబంధనలు డ్రైవర్లు తప్పక పాటించాలని రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ మధు కంటి వైద్యశాలలో జాతీయ రహదారి (ప్రయాణ) భద్రత మాసోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు విధి (తలరాత) నిర్ణయం కాదని తెలిపారు. తన క్లినిక్ లో ఈనెల 16 నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మానవ తప్పిదాలవలనే నేడు ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలు జబ్బులతో వచ్చే మరణాలతో పోటీ పడుతున్నాయని, ప్రమాదాల మరణ శాతం అధికంగా ఉంటోందని తగ్గించాల్సిన అవసరం అందరి పైన ఉందని తెలిపారు. ప్రమాదం జరిగిన గంటలోపు (గోల్డెన్ హౌస్ హవర్) చికిత్స సౌకర్యం కలిగిస్తే చాలా మరణాలను నివారించే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారుల వెంట అనుగుణంగా 50 కిలోమీటర్లకు ఒకచోట ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. దీనివల్ల వెనివెంటనే చికిత్స పొందే అవకాశం కలదని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందే విధంగా అవకాశాలను మెండుగా కల్పించాలని తెలిపారు. రహదారి నియమ నిబంధనలు పాటించకపోవడమే ప్రమాదాలకు హేతువతోందని తెలిపారు. ఓవర్టేక్ చేయుట, సెల్ఫోన్తో మాట్లాడుతూ డ్రైవ్ చేయుట చేయరాదని తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ లేదా సీట్ బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి నడపడం, నిద్రమత్తులో వాహనం నడపడం వలన ప్రమాదాలతో పాటు ప్రాణాలు పోయే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి వాహన డ్రైవరుకు దృష్టిలోపం ఉంటుందని, కంటిలో శుక్లము బట్టకు తెర కట్టినట్లు అగుపిస్తుందని, కావున వాహన చోదకులు విధిగా కంటి పరీక్షలతో కూడిన వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు.

# నారాయణ విద్యాసంస్థలో మరణించిన చరణ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**-విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలి**



**బత్తలపల్లి మేజర్ న్యూస్** అనంతపురం నగరంలో నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి కళాశాల భవనం పై నుంచి దూకి మరణించడం జరిగింది. ఈరోజు సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ బత్తలపల్లి మండలం లోని వారి నివాసం నందు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సిపిఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ సిపిఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు ఏఐటీయూసీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయి స్వామి సత్యసాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర సమితి సభ్యులు వంశీ మంజునాథ్ అరుణ్ కుమార్ రెడ్డి గౌతం మూర్తి సిపిఐ బత్తలపల్లి నాయకులు కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి నుండి నారాయణను బర్తరఫ్ చేయాలి

**-ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద నారాయణ కళాశాల యాజమాన్య నారాయణ దిష్టిబొమ్మ దగ్నం ప్రయత్నం అడ్డుకున్న పోలీసులు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం నగరంలో నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ సంస్థలను సీజ్ చేయాలని, విద్యార్థి చావుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారాయణను మంత్రి పదవి నుండి బర్తరాఫ్ చేయాలని శనివారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నారాయణ కళాశాల యజమాని నారాయణ దిష్టిబొమ్మ దగ్నం చేస్తున్న సందర్భంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసే దానిమీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలు కాపాడడం లేదు అని పేర్కొన్నారు. విద్యార్థి మరణానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రివర్గంలో నుండి నారాయణ కళాశాల యాజమాన్య నారాయణను మంత్రి పదవి నుండి భద్రపు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థలకు తొత్తుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయకులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే వందలాదిమంది విద్యార్థులు చనిపోయినప్పటికీ ఏ జిల్లాలో కూడా నారాయణ విద్యాసంస్థల పైన కేసు నమోదు కాలేదు అనంతపురం నగరంలో మరణించిన విద్యార్థికి సంబంధించి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేసు నమోదు చేయాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు కి కంప్లైంట్ అందజేసినప్పటికీ ఇప్పటివరకు కూడా నారాయణ కళాశాల యాజమాన్యం పైన కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. నారాయణ విద్యా సమస్యల యాజమాన్యులు లక్షల రూపంలో ఫీజులు దోపిడీ చేస్తున్నప్పటికీ కొంతమంది విద్యార్థులు తల్లితండ్రులు తమ




విద్యార్థులు బాగుపడాలి ఎన్ని అప్పుల పాలైన ఫీజులు కడతామన్న ఆశతో విద్యా సంస్థలకు చేర్పిస్తే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యార్థులకు విద్యను కాకుండా వాళ్ల బాడీలో కుటుంబ సభ్యులకు అప్పజెప్పుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటన పైన స్పందించి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకరం చుడతామని అవసరమైతే త్వరలో నారాయణ విద్యాసంస్థలను బందుకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ జనసేన విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి సిద్దు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర అధ్యక్షులు మంజునాథ్ సాయి హర్ష ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు జిల్లా ఉపాధ్యక్షులు గిరి సోము గణేష్ వైయస్సార్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు కైలాష్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా సంవిధాన్

# గౌరవ్ అభియాన్ కార్యక్రమం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ పిలుపుమేరకు బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, అధ్యక్షతన హిందూపురం పట్టణం 11వ వార్డు మోడల్ కాలనీలో 78, 79వ బూత్ లలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బూతు సభ్యులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ఆయన సేవలను కొనియాడారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆయనకు చేసిన అన్యాయాన్ని రెండుసార్లు ఆయన పోటీ చేస్తే అభ్యర్థిని నిలబెట్టి ఓడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆయన మీద గెలిచిన వ్యక్తికి పద్మభూషణ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ హయాంలో మొదటిసారిగా ఆయనకు భారతరత్న పురస్కారంతో గౌరవించడం జరిగిందని పేర్కొన్నారు. మరియు ఇప్పటి నరేంద్ర మోడీ హయాంలో అంబేద్కర్ పుట్టిన జన్మస్థానము, పెరిగిన ప్రదేశము, చదువుకున్న స్థలము, లండన్ లో ఆయన చదువుకున్న ప్రదేశము, ఆయన పని చేసిన స్థలము అన్ని ప్రదేశాలను కలిపి పంచ తీర్థాలుగా తీర్చిదిద్దడం చిత్తశుద్ధితో బడుగు బలహీన వర్గాల తరపున నిలబడి పోరాడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, శివప్ప, రమేష్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ పవిత్ర, శంకరమ్మ, మంజు, కార్తీక్, సాయి, వినయ్, గణేష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రథమ వార్షికోత్సవ ఆహ్వానపత్రిక ఆవిష్కరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నగరంలోని శ్రీ కామితార్థన మహాగణపతి పంచాయతన స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవ ఆహ్వానపత్రికను శుక్రవారం ఆవిశష్కరించారు. ఫిబ్రవరి 15, 16 తేదీల్లో జరుగనున్న కార్యక్రమం వివరాలను నిర్వాహకులు వెల్లడిరచారు. శుక్రవారం గణపతి పూజ, వాస్తు వరుణ పూజ, నాందీ పూజ, పంచగవ్వ మేళన ప్రోక్షణ ప్రాసన, రక్షాబంధనం, ఆచార్యాది ఋత్విగ్వర్ణం, కలశ స్థాపనం, అభిషేకంచ గణపతి భద్ర మండల ఆరాధనం, సూర్య నమస్కారాలు, సహస్ర మోదక మహా గణపతి హోమం, మంత్రపుష్పం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, అన్నదాన సేవ జరుగుతామన్నారు. సాయంత్రం షోడశోపచార పూజ, వాస్తు హోమం, రక్షోఘ్న హోమాలు, గకార గణపతి సహస్రనామార్చన, రుద్ర క్రమార్చన, మంత్రుపుష్పం, అష్టాపదాన సేవ, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. ఆదివారం ప్రాత:కాల పూజ, 108 గణపతి అథర్వశ్శర్ష ఉపనిషత్తో అభిషేకం, శ్రీరుద్ర, పురుష సూక్త, శ్రీసూక్తం, మన్యుసూక్త, హోమాదులు, మహా పూర్ణాహుతి, కుంబాభిషేకం, మంత్రపుష్పం, మహా మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తాదులు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపపకు పాత్రులు కావాలని కోరారు. వార్షికోత్సవానికి ధన, వస్తు రూపేష సహాయ సహకారాలు అందించి, శ్రీ కామితార్థద మహాగణపతి పంచాయతన స్వామి వార్షికోత్సవం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు చిరంజీవి శ్రీధాత్రి, వెంకటేశ్వర ప్రసాద్, పురుషోత్తం మురళీకృష్ణ, ఎస్.నిర్మళమురళీ, గొల్లపల్లి సుబ్రమణ్యం, వత్సశర్మ, అంజనేయులు, నాగమణి, మమత తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి

## - కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి

**అనంతపురం మేజర్ న్యూస్ :** ప్రెస్ నోట్ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా తలీ బాజావో అనే కార్యక్రమం సూపర్ సిక్స్ అమలు కు నోచుకోలేనందున ఈ కార్యక్రమం ప్రకటించడం జరిగింది. అనంతపురం జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ నందు వివిధ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు పాల్గొని పూర్తిస్థాయిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు శాలి దాద గాంధీ , ఎస్సీ సెల్ సాకే శంకర్ , శంకర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న అదేవిధంగా జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజల్ని మోసం చేయడమే గతంలో ఏడు నెలల కాలం కిందట ఎలక్షన్ ముందర తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు 15000 రూపాయలు ఇస్తామని అదేవిధంగా మహిళలకు 18 సంవత్సరాల వయసు నుండి 50 సంవత్సరాల వయసు వరకు ప్రతినెల 1500 రూపాయలు అక్కచెల్లెళ్లకు భరోసా కల్పిస్తామని అదేవిధంగా ఉచిత బస్సు మహిళల కోసం ఏర్పాటు చేస్తామని చెప్పి నిరుద్యోగం యువతకు



ఉద్యోగాలు క్యాలెండర్ ను వదులుతామని ఎవరికైతే ఉద్యోగాలు రాలేదు వారికి మూడు వేల రూపాయలు ప్రతినెల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ కల్పిస్తామని రైతన్న కోసం ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు పంట పెట్టుబడి సాయం కింద అందిస్తామని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు అమలు కానీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తూ గద్దెను ఎక్కిన చంద్రబాబు




నాయుడు ప్రభుత్వం తక్షణమే హామీలను అమలు చేయాలని సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేసి రాష్ట్ర ప్రజలకు అందించాలన్నారు.







### ద్విచక్ర వాహనదారులు

# హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

## -ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి - తాడిపత్రి ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

తాడిపత్రి మేజర్ న్యూస్ :ద్విచక్ర వాహనంలో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి అన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు హెల్మెట్ ధరించాలని తాడిపత్రి పట్టణంలో పోలీసుల అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనదారులకు ఏఎస్పి రోహిత్ కుమార్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ మీద ఆధారపడి మీ భార్య పిల్లలు మీ కుటుంబం అంతా ఉన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం ను నడిపి రోడ్డు ప్రమాదమునకు గురై ప్రాణము కోల్పోతే ఆ కుటుంబం అంతా అస్తవ్యస్తమై చిన్నాభిన్నమవుతుంది. ఒకవేళ గాయపడితే ఆర్థికంగా చితికి పోవాల్సి వస్తుంది అని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపి రోడ్డు ప్రమాదమునకు గురై చనిపోవుచున్న విషయంగా రాష్ట్ర హైకోర్టు ఈ విషయము తీవ్రంగా పరిగణించింది అని తెలిపారు. ఎవరైనా హెల్మెట్ లేకుండా జాతీయ రహదారిపై ప్రయాణించినచో వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుము చెల్లించేటట్లుగా హైకోర్టు ఉత్తర్వు కలదు కావున అందరు హెల్మెట్ ధరించి మీ ప్రాణాలు కాపాడుకుని మీ కుటుంబం రక్షించుకొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు సాయి ప్రసాద్, శివ గంగాధర్ రెడ్డి, మరియు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

